حدائق المعروف - تلغو

# సత్కార్య వనాలు




شعبة توعية الجاليات بالزلفي

هاتف: ٠٦ ٤٢٣٤٤٦٦ - فاكس: ٠٦ ٤٢٣٤٤٧٧ - ص.ب: ١٨٢


176

# حدائق المعروف

## ترجمه للغة التلغو

## شعبة توعية الجاليات في الزلفي

**الطبعة الأولى: 1432/07**

ⓗ **شعبة توعية الجاليات بالزلفي**

فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر

شعبة توعية الجاليات بالزلفي

حدائق المعروف - الزلفي، 1430هـ

ص 84 ؛ 12×17 سم

ردمك: 978-603-8013-10-6

(النص باللغة التلغو)

11- الفضائل الإسلامية 2- الآداب الإسلامية أ- العنوان

ديوي 212.2 1430/1549

رقم الايداع: 1430/1549

ردمك: 978-603-80-13-10-6

الصف والإخراج : **شعبة توعية الجاليات بالزلفي**

# حدائق المعروف

# ప్రథమ వనం

## ముస్లిముల రహస్యాలను కప్పి ఉంచుట

సోదర మహాశయా! కప్పి ఉంచుట అనేది రెండు రకాలుగా ఉంటుంది. 1. బాహ్యాముగా. 2. అంతర్యముగా.

అంతర్యముగా అంటే ఒక ముస్లిం ఏదైనా పాపం లేదా అశ్లీల కార్యానికి ఒడిగడితే నీవు అతడ్ని నలుగురి ముందుకు తెచ్చి అవమానపరచకు. అతడ్ని పాపం చేయకుండా నిరోధించు. మృదుత్వము, అప్యాయతతో కూడిన ఉపదేశం చేస్తూ అతనితో మెతక-వైఖరి అవలంభించు. అతడ్ని దాచి ఉంచి, అతని తప్పిదాన్ని బహిర్గతం చేయకు. అల్లాహ్ ఎవరి తప్పిదాన్ని కప్పి ఉంచాడో నీవు దాన్ని బట్టబయలు చేయకు.

మాఇజ్ అస్లమీ ﷺ తాను పాల్పడిన వ్యభిచారం గురించి ప్రవక్త ﷺ ముందు స్వయంగా తన నోట ప్రస్తావించాడు. అయినా ప్రవక్త ﷺ మాఇజ్ తన తప్పిదాన్ని కప్పి ఉంచి, అల్లాహ్‌తో క్షమాపణ కోరుకుంటే బావుండు అని తపన పడుతూ ఇలా అన్నారు: **ఏమైంది నీకు, తిరిగి వెళ్ళు, క్షమాభిక్ష కోరి, అల్లాహ్ వైపునకు మరలిపో**. (ముస్లిం 1695). మాఇజ్ ﷺ కొంత దూరం వెళ్ళి మళ్ళీ తిరిగి వస్తాడు. ప్రవక్తా! నన్ను పవిత్రపరచండి అని అంటాడు. ప్రవక్త అదే సమాధానమిస్తారు. ఇలా మూడు సార్లు జరుగుతుంది. ఎప్పుడైతే ప్రవక్తకు నమ్మకం కుదిరిందో అతను ఈ దుష్కార్యానికి

పాల్పడ్డాడని; ఈ పాపం నుండి పవిత్రుడవదలుచుకుంటున్నాడని; మరియు తాను తన ప్రభువుతో కలుసుకున్నప్పుడు అతనిపై ఈ పాపభారం ఉండద్దని ఆశిస్తున్నాడని. అప్పుడు ప్రవక్త ﷺ అతనిపై "హద్" (శిక్ష) విధించాలని సహచరులకు ఆదేశించారు. వారు అతన్ని తీసుకెళ్ళి అతనిపై రాళ్ళు రువ్వడం ఆరంభించారు. రాళ్ళ తాకిడిని సహించలేక అక్కడి నుండి పరుగెత్తాడు. కొందరు సహచరులు అతని వెంటబడి రాళ్ళు రువ్వారు. చివరికి అతను చనిపోయాడు. అతని పారిపోయే విషయం తెలిసినప్పుడు ప్రవక్త ﷺ ఇలా చెప్పారు:

(هَلَّا تَرَكْتُمُوهُ لَعَلَّهُ أَنْ يَتُوبَ فَيَتُوبَ اللهُ عَلَيْهِ).

"వెంబడించకుండా మీరెందుకు అతన్ని విడిచి పెట్ట లేదు. అతను **తౌబా చేసి ఉంటే అల్లాహ్ అతని తౌబాను అంగీకరించేవాడు".** (అబూ దావూద్ 4419). మరో ఉల్లేఖనంలో ఉంది:

(إِنَّهُ الْآنَ لَفِي أَنْهَارِ الْجَنَّةِ يَنْقَمِسُ فِيهَا).

**"ఇప్పుడతను స్వర్గపు కాలువల్లో మునిగితేలుతూ ఉన్నాడు".** (అబూ దావూదు 4428. (ఇది జఈఫ్ హదీస్).

**హా! ఎంతటి విచిత్రం!** ఎక్కడ ఏ దుష్కార్యం, ఏ చెడు సంభవిస్తుందో అని కొందరు నిరీక్షిస్తూ ఉంటారు. ఎందుకు? దానికి సంబంధించిన అధికారులకు తెలియజేస్తే వారు ధర్మపరమైన సాధనాలతో దాన్ని ఖండిస్తారు అనా? కాదు, దాన్ని ప్రజల్లో వ్యాపింపజేయాలని, అంతే కాదు సెల్, ఇంటర్ నెట్ లో మరియు ఇతర సాధనాలతో ప్రచురించాలని. ఇది వదంతులను వ్యాపింప-

జేయాలన్న వాంఛ, ఇది మహా విపరీతంగా పాకుతుంది. సరియైన ఇంక్వైరీ చేయుట, నిర్ధారించుట, దాచి ఉంచుట మరియు సభ్యతను పాటించుట లాంటి నిజమైన సాధనాలకు భిన్నంగా ఉంది ఈ వైఖరి. ధర్మపరమైన శ్రేయోభిలాష పునాదులను తెలుసుకోకుండా వీరు ఎక్కడున్నారు? అల్లాహ్ యొక్క ఈ ఆదేశాన్ని ఎందుకు చెవున బెట్టుట లేదు?

﴿إِنَّ الَّذِينَ يُحِبُّونَ أَنْ تَشِيعَ الفَاحِشَةُ فِي الَّذِينَ آمَنُوا لَهُمْ عَذَابٌ أَلِيمٌ فِي الدُّنْيَا وَالآخِرَةِ وَاللهُ يَعْلَمُ وَأَنْتُمْ لا تَعْلَمُونَ﴾ [النور:١٩]

﴿విశ్వాసుల మధ్య అశ్లీలత వ్యాపించాలని కోరేవారు, ప్రపంచం-లోనూ, పరలోకంలోనూ వ్యధాభరితమైన శిక్షకు అర్హులు. అల్లాహ్ ఎరుగును. మీరు ఎరుగరు﴾. (నూర్ 24: 19).

ప్రజల మరుగు విషయాల వెంట పడేవారు తమ ఈ అలవా-టును వదులుకోకుంటే వారు స్వయంగా నీచాతినీచమైన స్థితిలో అవమానానికి గురి కావలసి వచ్చే సందర్భం నుండి ఇకనైన భయపడాలి.

عَنْ أَبِي بَرْزَةَ الْأَسْلَمِيِّ ﷺ قَالَ: نَادَى رَسُولُ الله ﷺ حَتَّى أَسْمَعَ الْعَوَاتِقَ فَقَالَ: (يَا مَعْشَرَ مَنْ آمَنَ بِلِسَانِهِ وَلَمْ يَدْخُلِ الْإِيمَانُ قَلْبَهُ لَا تَغْتَابُوا الْمُسْلِمِينَ وَلَا تَتَّبِعُوا عَوْرَاتِهِمْ فَإِنَّهُ مَنْ يَتَّبِعْ عَوْرَةَ أَخِيهِ يَتَّبِعِ اللهُ عَوْرَتَهُ حَتَّى يَفْضَحَهُ فِي بَيْتِهِ).

అబూ బర్జా అస్లమీ ﷺ ఉల్లేఖనం ప్రకారం: నవయువకురాళ్ళకు

కూడా వినిపించే విధంగా ప్రవక్త ﷺ గొంతెత్తి చాటింపు చేస్తూ ఇలా చెప్పారు: "ఓ ప్రజలారా ఎవరైతే నోటి ద్వారా విశ్వసించారో, విశ్వాసం వారి ఆంతర్యంలో చేరలేదో! ముస్లిములను పరోక్షంగా నిందించకండి. వారి రహస్య విషయాల వెంటబడకండి. ఎవరు తన సోదరుని రహస్య విషయాల వెంట పడుతాడో అల్లాహ్ అతని రహస్య విషయాల వెంటపడుతాడు. అతడు తన ఇంట్లో ఉండగానే అల్లాహ్ అతడిని అవమానం పాలు చేస్తాడు". (అహ్మద్. సహీ లిగైరిహీ, దాని సనద్ హసన్).

బాహ్యముగా కప్పి ఉంచుట అంటే దుస్తులు లేకుండా నగ్నంగా ఉన్నవానికి దుస్తులు ధరించి ప్రజల చూపు పడకుండా ఉంచుట. అల్లాహ్ సాక్షిగా! ఇది ప్రియప్రవక్త పద్ధతి. మాఇజ్ అస్లమీ ؓ సంఘటనలో ఈ రెండు రకాలు ఉన్నాయి. (మొదటి రకం గురించి పై హదీసులు చదివారు, రెండవ రకం గురించి) అబూ దావూదు(4377)లో ఉంది, ప్రవక్త ﷺ హజ్జాల్ అను వ్యక్తిని మాఇజ్ కు ఏదైనా గుడ్డ ఇవ్వాలని ప్రోత్సహిస్తూ ఇలా చెప్పారు:

(لَوْ سَتَرْتَهُ بِثَوْبِكَ كَانَ خَيْرًا لَكَ).

**"నీ దుస్తులతో అతన్ని దాచి ఉంచితే అది నీ కొరకే మేలుగా ఉండును".**

అల్లాహ్ నిన్ను కాపాడుగాక! ప్రవక్త ﷺ ముస్లిముల బాహ్యాంతర రహస్యాలను, వారు సజీవంగా ఉన్నప్పుడు మరియు చనిపోయిన తర్వాత కూడా ఎలా దాచి ఉంచుతున్నారో గమనించు.

అల్లాహ్ నీకు సద్భాగ్యం ప్రసాదించుగాక! పూర్వపు ఇద్దరి పుణ్యపురుషుల్లో జరిగిన ఈ సంఘటన; వారు ముస్లిముల

రహస్యాలను కప్పి ఉంచడంలో ఉన్న ప్రవక్త ﷺ యొక్క ఉత్తమ పద్ధతిని ఎలా ప్రస్తావించుకుంటున్నారో శ్రద్ధగా పఠించు (ఆలకించు): ఇదిగో ఇతను అబ్దుల్లాహ్ హౌజని, ఇలా తెలిపారు: నేను ప్రవక్తగారి మొఅజ్జిన్ బిలాల్ ؓ ను హలబ్ అను ప్రాంతంలో కలిశాను. బిలాల్! ప్రవక్త ఖర్చులు ఎలా ఉండేవి ఏమైనా నాకు తెలుపుతావా అని అడిగాను. దానికి అతను ఇలా సమాధానం ఇచ్చాడు: ఆయన వద్ద ఏమి లేకుండింది. అల్లాహ్ వారిని ప్రవక్తగా చేసినప్పటి నుండి ఆయన గతించే వరకు నేనే ఆయన ఖర్చులకు బాధ్యునిగా ఉంటిని. ఆయన వద్దకు ఎవరైనా ముస్లిం నగ్న స్థితిలో వచ్చింది చూస్తే నన్ను ఆదేశించేవారు. నేను ఎవరి నుంచైనా అప్పు తీసుకొని అతనికి దుస్తులు ధరించి, భోజనం చేయించేవాడిని. ఒకసారి ఒక బహుదైవారాధకుడు నన్ను కలసి, బిలాల్! నేను చాలా ఉన్న-వాడిని, నా నుంచే నీవు అప్పు తీసుకో, చూడు సుమా! వేరెవ్వరి నుంచి తీసుకోవద్దు అని చెప్పాడు. నేను అలాగే చేసేవాడిని. ఒకనాడు నేను వుజూ చేసుకొని నమాజు కొరకు అజాన్ ఇవ్వ-డానికి సిద్ధమయ్యాను అప్పుడే అదే బహుదైవారాధకుడు కొందరి వ్యాపారుల మధ్య వస్తూ నన్ను చూడగానే 'ఓ హబషీ!' అని అరిచాడు. హాజరుగా ఉన్నాను చెప్పండి అన్నాను. అతి చెడ్డ ముఖంతో నా ముందుకు వచ్చి ఓ చెడ్డ మాట అని, తెలుసా నెల పూర్తి కావడానికి ఎన్ని రోజులున్నాయో? అని అడిగాడు. దగ్గరే ఉంది అని నేనన్నాను. కేవలం నాలుగు రోజులే అని చెప్పి, నీ మీద ఉన్న నా అప్పుకు బదులుగా నిన్ను తీసుకెళ్ళి నీవు గతంలో ఉన్నట్లు మేకల కాపరిగా ఉంచుతాను అని అనేశాడు. ఈ మాటలు విని నా గుండె చలించి పోయింది. ఇతరులకు కూడా

ఇలాంటి బాధే అవుతుంది కదా. నేను ఇషా నమాజు చేసుకున్నాను, అప్పటికి ప్రవక్త ﷺ ఇంటికి తిరిగి వచ్చేశారు. ఆయన వద్దకు వెళ్ళి నేను రావచ్చా అని అనుమతి కోరాను, ఆయన నాకు అనుమతించారు. నేను నా తల్లిదండ్రుల్ని మీకు అర్పిస్తును. ఏ బహుదైవారధకునితో నేను అప్పు తీసుకునేవాడినో అతడు ఇలా ఇలా అన్నాడు. నా వైపు నుండి మీరు చెల్లించడానికి మీ వద్ద ఏమీ లేదు, అలాగే నా వద్ద ఏమీ లేదు. అతడు నా పరువుతీయనున్నాడు. మీరు అనుమతిస్తే గనక ఇస్లాం స్వీకరించిన ఫలాన తెగవారి వద్దకు వెళ్తాను. నా అప్పు తీర్చడానికి అల్లాహ్ తన ప్రవక్తకు ఏదైనా ప్రసాదించవచ్చు. అక్కడి నుండి బయలుదేరి నా ఇంటికి వచ్చాను. నా తలవారి, తిత్తి, చెప్పులు మరియు ఢాలు నా తలకడన పెట్టుకున్నాను. సహరీ సమయం (ఫజ్ర్ సమయానికి కొంచం ముందు) అవుతుంది. ఇక నేను వెళ్దామని అనుకుంటున్నాను. ఎవరో ఒకరు పరుగెత్తుకుంటు వస్తూ బిలాల్! తొందరగా ప్రవక్త వద్దకు చేరుకో అని కేకేశాడు. నేను ప్రవక్త వద్దకు వచ్చాను. అక్కడ నాలుగు జంతువులు సామానులతో సహా ఉన్నాయి. అనుమతి కోరాను. అప్పుడు ప్రవక్త ﷺ 'అల్లాహ్ నీ అప్పు తేర్చడానికి పంపాడు అని శుభవార్త వినిపిస్తూ, అదిగో సామానులతో నిండి ఉన్న నాలుగు జంతువులను చూడటం లేదా? అని అడిగారు. అవును అని నేనన్నాను. ప్రవక్త ﷺ చెప్పారు: ఆ జంతువులు, వాటి మీద ఉన్న సామానులన్నియూ నీకే. వాటిలో బట్టలు, అన్నపానీయాలున్నాయి. ఫదక్ ప్రాంత రాజు బహుకరించాడు. వీటిని ఆధీనపరుచుకో నీ అప్పును చెల్లించు. .... (హదీసులో పూర్తి వివరణ ఉంది; బిలాల్ ؓ ప్రవక్త మీద ఉన్న అప్పంత చెల్లించి వచ్చి

ప్రవక్తకు తెలియజేశారు, అప్పుడు ప్రవక్త) ఆ సొమ్ము నా వద్ద ఉండగానే ఎక్కడ చావు వస్తుందో అన్న భయంతో (ఆ వార్త తెలిసినందుకు) అల్లాహ్ గొప్పతనాన్ని చాటుతూ, ఆయన స్తుతులు స్తుతించసాగారు. (అబూ దావూద్ 3055. షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ దీనిని సహీ అని అన్నారు).

రహస్యాలను కప్పి ఉంచుట చాలా ఉత్తమ గుణం. గొప్ప మనస్సుగలవారు ఈ గుణాన్ని అవలంబించి వారి సమావేశాలు ప్రజల పరువుల జోక్యంతోనే నిండిపోకుండా దూరంగా ఉంటారు. వారి కలములు ప్రజల తప్పులు వ్రాయడానికి అవసరం లేకుండా ఉంటాయి. వారి చెవులు ప్రజల దోషాలు వినకుండా మూతబడి ఉంటాయి. ఈ అందమైన కప్పిఉంచే గుణంది ఎంతటి వైభవం. నిజంగా ఇందులో అల్లాహ్ యొక్క గొప్ప దయను అంగీకరిస్తున్నట్లుంది: ఆయన మనల్ని నగ్నంగా పుట్టించాక అందమైన దుస్తుల్లో కప్పి ఉంచాడు.

﴿يَا بَنِي آدَمَ قَدْ أَنْزَلْنَا عَلَيْكُمْ لِبَاسًا يُوَارِي سَوْآتِكُمْ وَرِيشًا وَلِبَاسُ التَّقْوَى ذَلِكَ خَيْرٌ ذَلِكَ مِنْ آيَاتِ اللهِ لَعَلَّهُمْ يَذَّكَّرُونَ﴾ [الأعراف:٢٦]

**﴿ఓ ఆదము సంతానమా! మేము మీపై దుస్తులను అవతరింపజేశాము. అవి మీరు సిగ్గు పడే మీ శరీర భాగాలను కప్పుతాయి. మీ శరీర రక్షణకు శోభకు సాధనంగా ఉంటాయి. భయభక్తులు అనే దుస్తులే మంచి దుస్తులు. ఇది అల్లాహ్ సూచనలలోని ఒక సూచన. బహుశా ప్రజలు దీని ద్వారా గుణపాఠం నేర్చుకుంటారేమో!﴾**. (ఆరాఫ్ 7: 26).

మనం ఎన్నో పాపాలకు, దోషాలకు గురవుతున్నది చూస్తూ కూడా అల్లాహ్ మనల్ని సర్వ సృష్టి ముందు అవమాన పరచకుండా కాపాడి ఎంతో గొప్ప మేలు చేశాడు. ఏ రోజైతే మర్మావయవాలు బయటపడతాయో, పాపాలు అందరి ముందు ప్రత్యక్షంగా వస్తాయో ఆ రోజు అల్లాహ్ నిన్ను కప్పి ఉంచాడంటే ఇంతకంటే గొప్ప కప్పి ఉంచడం ఇంకేదైనా ఉంటుందా!! ప్రవక్త ﷺ చెప్పారు:

(إِنَّ اللهَ يُدْنِي الْمُؤْمِنَ فَيَضَعُ عَلَيْهِ كَنَفَهُ وَيَسْتُرُهُ فَيَقُولُ أَتَعْرِفُ ذَنْبَ كَذَا أَتَعْرِفُ ذَنْبَ كَذَا فَيَقُولُ نَعَمْ أَيْ رَبِّ حَتَّى إِذَا قَرَّرَهُ بِذُنُوبِهِ وَرَأَى فِي نَفْسِهِ أَنَّهُ هَلَكَ قَالَ سَتَرْتُهَا عَلَيْكَ فِي الدُّنْيَا وَأَنَا أَغْفِرُهَا لَكَ الْيَوْمَ فَيُعْطَى كِتَابَ حَسَنَاتِهِ وَأَمَّا الْكَافِرُ وَالْمُنَافِقُونَ فَيَقُولُ الْأَشْهَادُ هَؤُلَاءِ الَّذِينَ كَذَبُوا عَلَى رَبِّهِمْ أَلَا لَعْنَةُ اللهِ عَلَى الظَّالِمِينَ).

"నిశ్చయంగా (ప్రళయదినాన) అల్లాహ్ విశ్వాసికి దగ్గరగా వచ్చి తన దండ అతని మీద పెట్టి అతన్ని దాచి పెట్టుకుంటాడు. మళ్ళీ నీవు చేసిన ఫలాన పాపం గుర్తుందా, ఫలాన పాపం చేశావు కదూ? అని అడుగుతాడు. అవును ఓ ప్రభువు అని అతడంటాడు. అల్లాహ్ అతన్ని తన పాపాల గురించి ఒప్పిస్తాడు. (అతడు వాటిని ఒప్పుకొని) ఇక నాశనమయ్యానని భావిస్తాడు. అప్పుడు అల్లాహ్ అంటాడు: "నీ పాపాలను (ప్రజలకు తెలియకుండా) ప్రపంచంలో దాచి ఉంచాను. మరి ఈ రోజు వాటిని కూడా నీ కొరకు క్షమిస్తున్నాను". అప్పుడు (మిగిలిన) సత్కర్మల పత్రం అతనికి ఇవ్వబడుతుంది. అయితే అవిశ్వాసి మరియు వంచకుల విషయం ఇలా ఉంది: "తమ ప్రభువునకు అబద్ధాన్ని అంటగట్టిన వారు వీరే

**అని అపుడు సాక్షులు సాక్ష్యం చెబుతారు. విను! దుర్మార్గుల మీద దేవుని శాపం పడుతుంది".** (ఈ విషయం ఖుర్‌ఆన్ సూర హూద్ 11: 18లో ఉంది). (బుఖారి 2441, ముస్లిం 2768).

ప్రియ పాఠకుడా! ముస్లిములను కప్పి ఉంచే వనానికి చిత్తశుద్ధి అనే నీరు పెడుతూ ఉండు. అప్పుడే దాని ఉత్తమ పంటను కోయ-గలుగుతావు. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

(مَنْ سَتَرَ مُسْلِمًا سَتَرَهُ اللهُ فِي الدُّنْيَا وَالْآخِرَةِ)

**"ఎవరు తన తోటి ముస్లిం (పాపాల)ను కప్పిపుచ్చుతాడో అల్లాహ్ ఇహలోకంలోనూ, పరలోకంలోనూ అతని (పాపాలను) కప్పి-పుచ్చుతాడు".** (ముస్లిం 2699).

ఓ అల్లాహ్, ఓ కరుణమయా, కృపాసాగరా! నీ అందమైన ఛాయ తెరలో, ఉత్తమమైన క్షమాపణలో మమ్మల్ని కప్పిఉంచు!!

* * *

# ద్వితీయ వనం

## ముస్లిముల అవసరాలను తీర్చుట

ప్రియ సోదరా! ఈ వనం ఆరంభం ఒక చిన్న సంఘటన ద్వారా చేస్తాను, నా స్నేహితుడైన షేఖ్ (ఇబ్రాహీం బిన్ సాలిహ్, అహ్‌సాలోని షరీఆ కాలెజ్ లెక్చరర్) చెప్పారు:

"సుమారు 18 సంవత్సరాల ఒక నవయువకుడు అహ్‌సా నుండి దమ్మామ్ తన కార్లో బయలుదేరాడు. అతడు అస్థమ రోగి.

దమ్మామ్ చేరుకున్న వెంటనే అతనికి ఊపిరి ఆడనట్లు ఏర్పడింది. ఇది ఓ భయంకర విషయానికి సంకేతం అని అస్థమ రోగులకు ముందే తెలుసు. ఇలాంటప్పుడు వివేకవంతమైన చురుకుతనం, వెంటనే రోగి చుట్టు గుమిగూడి అతని ఆరోగ్యం గురించి సూక్ష్మ-మైన శ్రద్ధ చాలా అవసరం.

ఎప్పుడైతే తాను ఏ క్షణాన్నైనా స్పృహ తప్పి పోవచ్చని, పడి-పోవచ్చనీ ఆ యువకునికి అర్థమయ్యిందో, అప్పుడతను చుట్టాల ముందు పడిపోతే బాగుండదు కదా అన్న మరింత ఆవేదనతో దమ్మామ్ చేరుకొని ఏమంత సమయం కాక ముందే తిరిగి అహ్సా చేరుకోవాలని నిశ్చయించుకున్నాడు. అతని ఛాతిలో ఏదో అవస్త ఉన్నట్లు, సరిగ్గా శ్వాస తీసుకోలేక పోతున్నాడని దగ్గరున్న వారు గ్రహించి, ఈ స్థితిలో వెళ్ళకుంటే బావుంటదని ప్రాధేయ పడ్డారు. ఎన్నో రకాలుగా అతనిపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయినా అతడు ఒక్కటీ పట్టించు కోకుండా తిరిగి పోవడా-నికి తన కారు ఎక్కాడు. ఒక్కో క్షణం అతి కఠినంగా గడుస్తుంది. ఒక్కో క్షణం ఒక్కో శ్వాసను ఆపుతున్నట్లుంది. ప్రక్కన తిరుగుతే ధైర్యం ఇచ్చే కారుణ్యతండ్రి లేడు. మమకారంతో గుండెకు హత్తుకునే మాతృమూర్తి లేదు. త్వరగా తొలి చికిత్స అందించే, ఆపద్బాంధువ సోదరుడు లేడు. రెప్పలార్పకుండా ముందుకు చూస్తూ పోతే పొడగాటి రోడ్డు. గమ్యానికి చేరుకునేంత శక్తి లేనట్లు ఏర్పడుతుంది. సగం దారి చేరుకున్నాడో లేదో అవస్త ఎక్కువై పోయింది. కంట్రోల్ కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. కళ్ళు చేటగిల్లుతున్నాయి. చావు సమీపించినట్లనిపిస్తుంది. ఇక చివరి ఘడియలే అని భావించాడు. ఒక బ్రిడ్జి క్రింద కారును ఆపాడు.

దారి గుండా పోయేవారితో ఏదైనా సహాయం కోరుదామన్నా శక్తి లేకుండా అయిపోయింది. ఆశలు కోల్పోయాడు. ఇక అల్లాహ్ వైపునకు మరలాడు. అమానతుగా ఉన్న ఆత్మను అప్పజెప్పటానికి, ఒంటరి ప్రయాణంలో ఉండి, ఏమి చేయాలో దోయక అనుకోకుండా బండి నుండి దిగి దాని ముందు వచ్చి పెలకిల పడ్డాడు. బహుశా అల్లాహ్ కారుణ్యం కురుస్తేందేమో, జాడలేని ఒంటరితనంపై అల్లాహ్ కరుణ దృష్టి పడుతుందేమో. అదే క్షణంలో తనకు తానే మరచిపోయినట్లయింది. స్పృహ తప్పినట్లయింది. ఏమి జరుగుతుందో ఏమీ తెలియదు. ఒక విషయం తప్ప; ఇక ఈ జీవితాన్ని దాని అందచందాలను వీడిపోయే సమయం వచ్చేసిందని.

కాని అల్లాహ్ కారుణ్యం అతని వెంటే వెంబడిస్తూ ఉంది. ఎందుకు అలా కాదు? ఆయన కరుణామయుడు, క్షమించువాడు, కృపాసాగరుడు, ఓర్పుగల పరిశుద్ధుడు.

దారి గుండా పోతున్న ప్రయాణికుల్లో ఒకతను స్పృహ తప్పినట్లు తన కారుపై పడి ఉన్న పడుచుపిల్లవాడిని చూడటానికి వస్తాడు. ఏ యాక్సిడెంట్ చిహ్నాలు లేవు, ఇతని ఈ స్థితికి అసలు కారణం ఏమిటో తెలియడం లేదు. అయినా అతను ప్రశ్నల మోతలకు తావివ్వకుండా ముందు ఈ అపరిచిత వ్యక్తికి సహాయం అందించాలి అని చెయితో పట్టి చూస్తే యువకుని చెయ్యి కదిలినట్లు చూశాడు అతడు తన మూతి, ముక్కు వైపు సైగ చేస్తున్నాడు. అంటే ఇక శ్వాస నడిచే అవకాశాల్లేవు అని తెలియజేస్తున్నాడు. అతడ్ని ప్రాణంతో చూసి ఈ పుణ్యాత్ముడు సంతోషపడ్డాడు. అల్లాహ్ అతడ్ని కాపాడడానికే నన్ను పంపాడెమో అని అనుకొని, దగ్గర

ఉన్న ఓ ఊరిలో మంచి చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ వద్దకు తీసుకెళ్ళడా-
నికి తొందర పడ్డాడు. అక్కడికి చేరుకున్నాక తన మెడపై వచ్చి
పడ్డ అమానతు పట్ల మంచి శ్రద్ధ చూపాడు ఓ డాక్టర్. ఆ పుణ్యా-
త్ముడు శ్వాస ఆగిపోతున్న, చావుగురకలకు గురైన యువకుని
తలాపున నిలబడి చూస్తునే ఉన్నాడు. తాను ఏ ఉద్దేశంతో ప్రయా-
ణానికి బయలుదేరాడో మరచి పోయాడు. లోకాన్నే తన వెనక
వదిలాడు. ప్రాణం కోల్పోతున్న మనిషిని కాపాడుటకు ముందుకు
వచ్చి అల్లాహ్ దయతో తిరిగి అతని స్థానంలో చేర్చడానికి. ఏదో
ముందు నుండే పరిచయం ఉన్నట్లు కాదు. ఐహిక లాభాన్ని
ఉద్దేశించీ అంతకు కాదు. అల్లాహ్ అనుగ్రహించిన ఓ సత్కార్యం
చేసుకోవాలని మాత్రమే. అలాగే దృష్టి సారించి యువకుని వైపు
చూస్తూ, తనకు తోచిన శ్రద్ధ చూపుతూ, అల్లాహ్ అతనికి స్వస్థత
ప్రసాదించాలని, తిరిగి కొత్త జీవితం దొరకాలని అల్లాహ్‌తో దుఆలో
నిమగ్నుడై ఉన్నాడు. కొంచం కొంచం మంచిగా శ్వాస తీసుకోగలు-
గుతున్నాడు. క్లిష్టపరిస్థితి దూరమవుతుంది. వ్రేళ్ళు ఆడుతన్నాయి.
జీవితం మెరుపు కళ్ళల్లోని కాంతి ద్వారా మినుకుమినుకుమం-
టుంది. ఆ పుణ్యాత్ముడు ఎంతో ఆశతో డాక్టర్ కళ్ళల్లో కళ్ళేసి
తదేకదృష్టి సారించి ఉన్నాడు. అతని మోమున ఒక ఆనందమైన
చిరునవ్వు గురించి పెనగులాడుతున్నాడు. క్షణం తర్వాత క్షణం
గడుస్తుంది. నీ ప్రభువు కారుణ్యం మేలుచేసేవారికి సమీపం కనబ-
డుతుంది. యువకుని శరీరంగాలలో జీవచలనం మొదలయింది.
డాక్టర్ ముఖకవలికల్లో సంతోషం తొనికిసలాడింది. అతని నూతన
జీవిత శుభవార్త డాక్టర్ నోట వెలువడింది. ఆ పుణ్యాత్ముడు
అప్పుడే అతని నోట అతని ఇంటి ఫోన్ నంబర్ తెలుసుకున్నాడు.

అతని ఇంటివారికి తాను తెలియకుండా ఉండటానికి అక్కడి నుండి జారుకున్నాడు. తన ఈ సత్కార్యాన్ని వివేకవంతముతో గట్టెక్కించడానికి అతని ఇంటికి ఫోన్ చేసి వారి అబ్బాయి క్షేమ విషయంతో పాటు ప్రస్తుతం ఉన్న అడ్రస్ వారికి తెలిపేశాడు.

కాని:... మీరెవరండి మాట్లాడుతున్నది? చెప్పండి అల్లాహ్ మీకు సద్భాగ్యం ప్రసాదించుగాక? ఓ పుణ్యాత్ముడా మీరెవరో చెప్పండి? మీ శుభనామం తెలియజేయండి, మీ గొప్పతనం గురించి ప్రజలకు తెలుపనివ్వండి, మీరు చేసిన సత్కార్యం గురించి వివరించ-నివ్వండి, మీరు మాకు చేసిన మేలుకు బదులుగా మీకు మేలు చేయనివ్వండి,పరిశుద్ధుడైన అల్లాహ్ దయతో మా కొడుకు ప్రాణాన్ని కాపాడిన మీరు, మీకు ఏ మేలు చేస్తే సమతూలుతుంది. మిమ్మల్ని గౌరవించి, సత్కరించే భాగ్యం మాకివ్వరా? చెప్పండి మీరెవరు? అన అడిగిన ప్రశ్నకు బదులుగా "పుణ్యం సంపాదించుకోదలిచిన వాడు"... అన్న రెండే రెండు పదాలు చెప్పి కరుణామయుడు, కనికరించేవాడైన అల్లాహ్ నుండి సత్ఫలితాన్ని ఆశిస్తూ ఆ పుణ్యాత్ముడు ఫోన్ పెట్టేశాడు.

సత్కార్యం చేసినవాడా నీకు శుభం కలుగుగాక, అల్లాహ్ నీకు సరిపోవుగాక, నీ అడుగులు మంచి వైపే పయనమవుగాక, అల్లాహ్ నిన్ను సర్వ చెడుల నుండి కాపాడి, రక్షణ కల్పించుగాక, అల్లాహ్ నీ ఆరోగ్యం, నీ జీవితం, నీ సంతానాల్లో శుభం, వృద్ధి కలుగజేయు- గాక, మీకు, మాకూ స్వర్గంలో ఉన్నత స్థానం ప్రసాదించుగాక అని వారు దీవించారు.

షేఖ్ నాతో చెప్పాడు: ఇప్పటికీ దీనమైన, వినయపూర్వకమైన

ఈ చేతులు ఆ పుణ్యాత్ముని కొరకు దుఆ చేయుటకై అల్లాహ్ ముందు ఎత్తబడుతాయి. అతని మేలు గుర్తుకొచ్చినప్పుడల్లా ఇదే పరిస్థితి ఉంటుంది.

తన సోదరుని ఓ అవసరాన్ని తీర్చాడు, చూడ్డానికి అదేమంతలే... కాని దానికి రెండు పక్కల్లో (ఇరువైపుల్లోని మధ్య) ఉన్న మనస్సు కావాలి. తన సోదరుని అవసరం తీర్చి ఎంత గొప్ప అదృష్టం సంపాదించాడు!! త్వరలో తీసుకెళ్ళి తొలి చికిత్స చేయించి ఏ సాఫల్యం, విజయం సాధించాడు!! నిశ్చయంగా అది గొప్ప సాఫల్యం, విజయం, దాని గురించే అల్లాహ్ ఇలా తెలిపాడు:

﴿وَاعْبُدُوا رَبَّكُمْ وَافْعَلُوا الْخَيْرَ لَعَلَّكُمْ تُفْلِحُونَ﴾ [الحج:٧٧]

﴾మీ ప్రభువును ఆరాధించండి, మంచి పనులు చేయండి, వీటి ద్వారానే మీకు సాఫల్య భాగ్యం లభిస్తుంది﴿. (హజ్ 23: 77).

సోదరా నీకు సద్భాగ్యం ప్రాప్తమవుగాక! నీ సోదరుని ఏదైనా అవసరం తీర్చడంలో వెనకాడకు, అది నీ సమయం కేటాయించైనా, నీ శ్రమ ద్వారానైనా సరే. నీ సృష్టికర్త నీ అవసరాల్ని తీరుస్తూ ఉంటాడని, నీ బాధను తేలికగా చేస్తాడని, నీ చింతను దూరం చేస్తాడని మరియు నీ ఉపాధిలో శుభం కలుగజేస్తాడని నమ్మకం ఉంచు. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

(وَمَنْ كَانَ فِي حَاجَةِ أَخِيهِ كَانَ اللهُ فِي حَاجَتِهِ).

"ఎవరైతే తన సోదరుని అవసరాన్ని తీరుస్తూ ఉంటాడో అల్లాహ్ అతని అవసరాన్ని తీరుస్తాడు". (బుఖారి 2442, ముస్లిం 2580). మరో సందర్భంలో చెప్పారు:

(صَنَائِعُ الْـمَعْرُوفِ تَقِي مَصَارِعَ السُّوءِ).

**"సత్కార్యాలు చెడు స్థానాల నుండి కాపాడుతాయి".** (తబ్రానీ. ఇది హసన్ హదీసు). మరో సారి చెప్పారు:

(وَتُعِينُ الرَّجُلَ فِي دَابَّتِهِ فَتَحْمِلُهُ عَلَيْهَا أَوْ تَرْفَعُ لَهُ عَلَيْهَا مَتَاعَهُ صَدَقَةٌ).

**"ఒక వ్యక్తి వాహనము మీద కూర్చోడానికి లేదా అతని ఏదైనా సామాను దాని మీద పెట్టడానికి అతనికి సహాయపడుట కూడా సత్కార్యమే".** (ముస్లిం 1009, బుఖారి 2989).

బహుశా నీవు ఒక హవాల్దారునిగా పనిచేస్తున్న వీరుని సంఘటన విని ఉంటావు. అతని పేరు జుమ్ హూర్ బిన్ అబ్దుల్లాహ్ గామిదీ రహిమహుల్లాహ్. ఏదో కోర్ నిష్ లో మునుగుతున్న ఒక తండ్రి అతని ఇద్దరు కొడుకులను కాపాడే భాగ్యం అల్లాహ్ అతనికి ప్రసాదించాడు. అస్ర్ నమాజు చేసుకోవడానికి తాను ఓ మస్జిద్ వైపు వెళ్తుండగా 'కాపాడండి, కాపాడండి' అని అంతరాత్మ నుండి వెళ్తున్న, పరిచయమైన కేకలు విని, క్షణం పాటు ఆలస్యం చేయకుండా మునుగ బోతున్న ఆ ముగ్గురి ప్రాణాలు కాపాడుటకు ప్రయత్నం చేసి, ముందు తండ్రిని కాపాడి ఒడ్డుకు చేర్చి తన మిత్రునికి అప్పజెప్పాడు. అనంతమైన ధైర్యంతో, నిరుపమానమైన త్యాగంతో తన ఆత్మను, జీవితాన్ని ధారాపోసి తండ్రి లాంటి ప్రేమతో ఇద్దరు పిల్లలను కాపాడుటకు వెంటనే వెనక్కి తిరిగాడు. వారిద్దరిని కాపాడే భాగ్యం అల్లాహ్ అతనికి ప్రసాదించాడు. కాని క్షేమంగా ఒడ్డు చేరుకొనుటకు అతని శక్తి అతనికి తోడివ్వలేక పోయింది. విపరీతమైన అలసటకు గురయ్యాడు. సముద్ర సుడిగుండంలో

పట్టు కోల్పోయాడు. కెరటాలు అతన్ని మరింత లోతుకే తీసుకెళ్ళ సాగాయి. శక్తి నశించి పోయింది. కళ్ళ ముందే కొంచెం కొంచెం జీవిత జ్యోతి ఆరిపోయింది. అతడు అల్లాహ్ మార్గంలో అమరవీరుడ-య్యాడు. బహుశా ఈ అమరవీర పతకం తన గురించే ఎదిరి చూస్తుండవచ్చు. మనం ఇదే మంచి భావన ఉంచుతాము. అల్లాహ్ ఇదే మంచి స్థానం అతనికి ప్రాప్తి చేయుగాక. అయితే ఇలా ఈ వీరుడు కనుమరుగయి పోయాడు. సముద్రం లోతులోకి మునిగి పోయాడు. తన ఈ ధైర్యం మరియు శౌర్యంతో అరుదైన ఫిదాయీ మరియు ప్రాధాన్యత పలకలు చెక్కాడు. వాస్తవానికి మన ఈ కాలంలో ఇది అరుదైన నిదర్శన. నేను ఇంకేమనాలి. ఇంతకంటే ఎక్కువ ఏమీ అనలేను. అల్లాహ్ నీపై అనేకానేక కరుణలు కురిపిం-చుగాక. విశాల స్వర్గంలో నివాసముంచుగాక. అమరవీరుల, పుణ్యాత్ముల స్థానం ప్రసాదించుగాక. ఆయన సత్కార్యఫల-మిచ్చువాడు, కనికరం, దయ కలవాడు.

నీ సోదరుని అవసరం అంటే: అతనికి ఏదైనా బాధ ఉంటే నీవు దాన్ని సులువుగా చేయుట. అవస్త ఉంటే చికిత్స చేయించుట. అప్పు ఉంటే తీర్చుట. అతను అడిగినప్పుడు అప్పిచ్చుట. ఏదైనా లోపం ఉంటే దూరం చేసి అతని పరువు కాపాడుట. స్నేహం ద్వారా తృప్తినిచ్చుట. అతని వెనక అతని కొరకు దుఆ చేయుట. ప్రతి సత్కార్యంలో అతనికి చేయూతనిచ్చుట. మంచి విషయంలో సహాయపడుట. ఈ సత్కార్యాల ద్వారా అల్లాహ్ ప్రేమను చూరగొని, ఆయన కొరకే ప్రాయాసపడి ఆయన సంతృప్తి పొంది విజయ వంతునివి అయిపో.

❊ ❊ ❊

# తృతీయ వనం

## అల్లాహ్ మార్గంలో దానధర్మాలు చేయుట

ప్రియ సోదరా! దైవ వాగ్దానాలు, అప్పులిచ్చేవారికి రెండితలు లభించే పుణ్యాలు, ఉత్తమ ఫలితాలు, ఎల్లకాలం ఉండే ఫలాలు, నీడలు గల స్వర్గాలు. ఎవరికి? మనస్తృప్తితో, ఆత్మసంతోషంతో, ఉదార గుణంతో దానం చేసేవారికి. అతని ముందు ఉత్తమ వాగ్దాన ఖుర్ఆన్ ఆయతులు అట్లే వచ్చేస్తాయి:

﴿مَن ذَا الَّذِي يُقْرِضُ اللهَ قَرْضاً حَسَناً فَيُضَاعِفَهُ لَهُ وَلَهُ أَجْرٌ كَرِيمٌ﴾

[الحديد : ١١]

﴾అల్లాహ్ కు రుణం ఇచ్చేవాడెవడైనా ఉన్నాడా? మేలైన రుణం: అటువంటి వానికి అల్లాహ్ దానిని ఎన్నో రెట్లు పెంచి తిరిగి ఇస్తాడు. అతనికి ఎంతో శ్రేష్ఠమైన ప్రతిఫలం లభిస్తుంది﴿. (హదీద్ 57: 11).

﴿الَّذِينَ يُنْفِقُونَ أَمْوَالَهُمْ بِاللَّيْلِ وَالنَّهَارِ سِرًّا وَعَلَانِيَةً فَلَهُمْ أَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ﴾ [البقرة:٢٧٤]

﴾తమ సంపదను రేయింబవళ్ళు బహిరంగంగానూ, రహస్యంగానూ ఖర్చు చేసే వారు తమ ప్రతిఫలాన్ని తమ ప్రభువు వద్ద పొందుతారు﴿. (బఖర 2: 274).

దానధర్మాలు ఐశ్వర్యవంతమైన చెలమ. దాని ప్రవాహంతో జీవిత పాపాలు, కష్టాలన్నీ కొట్టుకపోతాయి. మంచి విషయాల్లో

ఖర్చు పెట్టుట ఎన్నో పెద్ద రోగాలకు బల్సమ్ చికిత్స లాంటిది. గుప్తంగా ఖర్చు పెట్టుట వలన ధనంలో అభివృద్ధి, శుభాలు కలుగుతాయి. భూమ్యాకాశాల ప్రభువు వీటి వాగ్దానం చేశాడు.

﴿ قُلْ إِنَّ رَبِّي يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَشَاءُ مِنْ عِبَادِهِ وَيَقْدِرُ لَهُ وَمَا أَنفَقْتُمْ مِنْ شَيْءٍ فَهُوَ يُخْلِفُهُ وَهُوَ خَيْرُ الرَّازِقِينَ ﴾ [سبأ:٣٩]

**﴾ఇలా చెప్పండి: నా ప్రభువు తన దాసులలో తన కిష్టమైన వారికి విస్తృతమైన ఉపాధిని ఇస్తాడు. తన కిష్టమైన వారికి ఆచితూచి ఇస్తాడు. మీరు దేనిని ఖర్చు చేసినప్పటికీ దాని స్థానంలో ఆయనే మీకు మరింత ఇస్తాడు. ఆయనే సర్వశ్రేష్ఠుడైన జీవనోపాధిప్రదాత﴿.** (సబా 34: 39).

ఔదార్యుడా! నీవు చేసే దానం ఒక బీజం లాంటిది. ఈ నేలపై కాలు మోపిన అతి ఉత్తమమైనవారు; అంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాని బీజం నాటారు. **"వాస్తవానికి దానధర్మాలు చేయడంలో ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రభంజనం కన్నా చురుకుగా ఉండేవారు".** (బుఖారి 6, ముస్లిం 2308).

ఈ వనంలోని పూవుల్లో ఒక పూవును సమీపించడానికి ఈ పేజిలో ఈ సంఘటన చదువుదాము. తెల్ల జాతివారి ఇంట్లోని ఓ వ్యక్తి మధ్యలో ఉన్న మంచం మీద సంపూర్ణ జడత్వానికి గురి అయిఉన్నాడు. అతని ప్రక్కనే ఉన్న నాడిమితి (Pulsimeter), శ్వాసను కంట్రోల్ చేసే యంత్రం మరియు మెడికల్ సుల్యూషన్ ట్యూబుల గురించి అతనికి ఏమీ తెలియదు.

సంవత్సరం పైగా ఎడతెగ కుండా ప్రతి రోజు అతని భార్య మరియు 14 సంవత్సరాల ఓ కొడుకు అతని వద్దకు వచ్చి, ప్రేమ, వాత్సల్యంతో అతని వైపు చూసి, అతనికి బట్టలు మార్చి, అతని క్షేమ విషయాలు తెలుసుకుంటూ, అతని గురించి డాక్టర్ తో కూడా మరిన్ని వివరాలు తెలుసుకుంటూ ఉండేవారు. అతనిలో ఏ కొత్త మార్పు లేకుండా, ఎక్కువ తక్కువ కాకుండా అదే ఆరోగ్య స్థితిలో సంపూర్ణ జడత్వం (Coma)లో ఉన్నాడు. అల్లాహ్ తప్ప అతని స్వస్థత ఆశ ఎక్కడా లేకుండా అయిపోయింది. కాని ఓర్పుగల స్త్రీ మరియు యౌవనారంభదశలో ఉన్న అబ్బాయి ఇద్దరూ వినయ నమ్రతతో తమ చేతులు అల్లాహ్ వైపు ఎత్తి అతని స్వస్తత, ఆరోగ్యం గురించి దుఆ చేయనిదే అక్కడి నుండి వెళ్ళేవారు కారు.

అదే రోజు మళ్ళీ తిరిగి రావడానికి హాస్పిటల్ నుండి వెళ్ళిపోయేవారు. ఇలా ఎడతెగకుండా చికాకు, అలసట లేకుండా ప్రతి రోజు వస్తూ ఉండేవారు. హృదయాలు ప్రేమతో ఏకమైనాయి, సత్యంతో కలసిపోయాయి, కష్టాల్లో ఓర్పు, సానుభూతి, జాలి లాంటి పూర్ణసౌందర్య పుష్పాలు పుష్పించాయి.

ఏ కొత్త మార్పు లేని ఈ శవం లాంటి రోగి దర్శనానికి వస్తున్న స్త్రీ మరియు అబ్బాయిని చూసి పేషెంట్లు, నర్సులు, డాక్టర్లే ఆశ్చర్యపోయేవారు. అల్లాహ్! అల్లాహ్!! ఎంతటి విచిత్రమైన సందర్భం! తన ప్రక్కన ఏముందో తెలియని రోగి దర్శనం రోజుకు రెండు సార్లా? డాక్టర్లు మరియు వారి అసిస్టెంటులు వారిద్దరిపై జాలి, దయ చూపుతూ అతని దర్శనమవసరం లేదు. వారంలో ఒకసారి రండి చాలు అని స్పష్టం చేశారు. అప్పుడు "అల్లాహుల్

ముస్తఆన్, అల్లాహుల్ ముస్తఆన్"[1] అన్న పదాలే ఆ శ్రేయోభిలాష గుణం గల ఆడపడచు నోట వెళ్లేవి.

ఒకరోజు ... భార్య, కొడుకుల దర్శానినికి కొంచెం ముందు ప్రభావితమైన ఓ వింత సంఘటన సంభవించింది; కోమలో ఉన్న మనిషి తన మంచంలో కదులుతున్నాడు, ప్రక్క మార్చుతున్నాడు, క్షణాలు గడవక ముందే కళ్ళూ తెరుస్తున్నాడు, ఆక్సిజన్ యంత్రాన్ని తన నుండి దూరం జేస్తూ, సరిగ్గా కూర్చుంటున్నాడు, నర్సును పిలుస్తూ ఓ కేక వేస్తున్నాడు. ఆమె బిత్తరపోయి వెంటనే హాజరయింది. అతడు ఆమెతో వైద్య యంత్రాలన్నిటి (Medical equipments)ని తీయమని కోరాడు. ఆమె నిరాకరించి వెంటనే డాక్టర్ ను పిలిచింది. అతడు దిగ్భ్రాంతి చెందాడు. వెంటనే ఎన్నో రకాల చెకప్ లు చేశాడు. కాని ఆ మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నాడు. అప్పుడు డాక్టర్ అవును ఈ యంత్రాలన్నిటిని తీసేసి అతని శరీరాన్ని శుభ్రపరచండని ఆదేశించాడు.

నిష్ఠగల భార్య దర్శన సమయం సమీపించింది. భార్య మరియు కొడుకు తమ ప్రియమైనవారి వద్దకు వచ్చారు. నేను ఏ విధంగా ఆ దయార్ద్ర క్షణాలను వర్ణించాలో, ఏ పదాలను కూర్చి నీ ముందు ఉంచాలో, వాస్తవానికి (వర్ణాతీతమైన ఘడియ అది) చూపులు చూపులను కౌగలించుకుంటున్నాయి, అశ్రువులు అశ్రువుల్లో మిశ్రమం అయిపోతున్నాయి. చిరునవ్వులు పెదవులపై నివ్వెర పరుస్తున్నాయి. అనుభూతులు నోరుమూతపడవేశాయి. కేవలం అమిత దయాలుడు, మహోపకారుడైన అల్లాహ్ స్తోత్రములు తప్ప. ఆయనే ఆమె భర్తకు స్వస్తత వరం ప్రసాదించాడు.

---

[1] సహాయం కోసం అర్థింపదగిన వాడు అల్లాహ్ మాత్రమే.

ఓ పుణ్యాత్ములారా ఈ సంఘటన ఇక్కడికే అంతం కాలేదు. ఇందులో ఓ గొప్ప రహస్యం ఉంది. అది స్పష్టమయ్యే వరకు డాక్టర్‌కే ఓపిక లేదు. వెంటనే అతని భార్యను 'నీవెప్పుడైనా ఇతడ్ని ఈ స్థితిలో చూడగలుతావని ఆశించావా?' అని ప్రశ్నించాడు. ఆమె చెప్పింది: 'అవును, అల్లాహ్ సాక్షిగా! ఒక రోజు తప్పక రానుంది ఆయన మా రాక గురించి కూర్చుండీ వేచిస్తారు అని నేను ఆశించాను'.

డాక్టర్ చెప్పాడు: అతను ఈ స్థితికి రావడానికి ఎదో విషయముంది. అందులో వైద్యశాలకే గాని లేదా వైద్యులకే గాని ఏ ప్రమేయం, ఏ పాత్ర లేదు. అల్లాహ్ సాక్షిగా అడుగుతున్నాను నీవు తప్పక చెప్పే తీరాలి. అవును? రోజుకు రెండేసి సార్లు నీవు ఎందుకని వస్తూ ఉంటివి? నీవు ఏమి చేస్తూ ఉంటివి?

ఆమె చెప్పింది: నీవు నాపై అల్లాహ్ పేరున ప్రమాణం చేసి అడగావు గనక చెబుతున్నాను: నేను మొదటి దర్శనానికి ఆయన తృప్తి మరియు ఆయన గురించి దుఆ చేయుటకు వచ్చేదానిని. మళ్ళీ నేను, నా కొడుకు అల్లాహ్ సామీప్యం కోరుతూ, అల్లాహ్ ఆయనకు స్వస్థత ప్రసాదించాలని బీదవాళ్ళ మరియు నిరుపేదల వద్దకు వెళ్ళి దానధర్మాలు చేసేవాళ్ళము.

అల్లాహ్ ఆమె ఆశను, దుఆను నిరాశగా చేయలేదు. ఆమె చివరి దర్శనానికి వచ్చి, ఆయన రాక కొరకు వేచిస్తూ ఉన్న ఆమె, ఆయన్ని తన వెంట తీసుకువెళ్ళసాగింది. ఆమె, ఆమె ఇంటి వారి కొరకు చిరునవ్వులు, సంతోషాలు తిరిగి రాసాగాయి.

ఎంత పరిపక్వమైన ఫలము అది. మరెంత రుచిగల పండు అది.

﴿الَّذِينَ يُنْفِقُونَ أَمْوَالَهُمْ بِاللَّيْلِ وَالنَّهَارِ سِرًّا وَعَلَانِيَةً فَلَهُمْ أَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ﴾ [البقرة:٢٧٤]

**﴿తమ సంపదను రేయింబవళ్ళు బహిరంగంగానూ, రహస్యంగానూ ఖర్చు చేసేవారు తమ ప్రతిఫలాన్ని తమ ప్రభువు వద్ద పొందుతారు. వారికి ఏ విధమైన భయంగాని, దుఃఖంగాని కలిగే అవకాశం లేదు﴾**. (బఖర 2: 274).

ఈ సంఘటనను గౌరవనీయులైన అధ్యాపకులు అహ్మద్ సాలిమ్ బా దువైలాన్ "లా తయ్‌అస్" అన్న తన రచనలో పేర్కొన్నారు. అల్లాహ్ వారికి మరింత సద్భాగ్యం ప్రసాదించుగాక. మరియు మా వైపున ఉత్తమ ఫలితం నొసంగుగాక.

అల్లాహ్ దయ చాలా గొప్పది. ఆయనే ఇలా ఆదేశించాడు:

﴿لَنْ تَنَالُوا الْبِرَّ حَتَّى تُنْفِقُوا مِمَّا تُحِبُّونَ﴾ [آل عمران:٩٢]

**﴿మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టనంత వరకు మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు﴾. (ఆలిఇమ్రాన్ 3: 92).**

దానధర్మాలు ఏ చోట చేస్తే చాలా మేలు ఉందో వెతకాలి. అయితే అన్నిట్లో కెల్లా అతిఉత్తమమైన స్థానం అల్లాహ్ వద్ద అతి చేరువ స్థానం పొందుటకు ఇల్లాలు, పిల్లలకు మరియు బంధువులపై ఖర్చు చేయాలి.

عَنْ أُمِّ سَلَمَةَ ﵂ قُلْتُ يَا رَسُولَ الله ﷺ هَلْ لِي مِنْ أَجْرٍ فِي بَنِي أَبِي سَلَمَةَ

أَنْ أُنْفِقَ عَلَيْهِمْ وَلَسْتُ بِتَارِكَتِهِمْ هَكَذَا وَهَكَذَا إِنَّمَا هُمْ بَنِيَّ قَالَ: (نَعَمْ لَكِ أَجْرُ مَا أَنْفَقْتِ عَلَيْهِمْ).

ఉమ్మె సల్మా ﷺ ప్రవక్త ﷺ వద్దకు వచ్చి 'ప్రవక్తా! నేను అబూ సలమ సంతానం కొరకు ఖర్చు చేస్తే నాకు పుణ్యం లభిస్తుందా? నేను వారిని (దీన స్థితిలో చూస్తూ) వదలలేను. వాళ్ళు కూడా నా పిల్లలే కదా?' అని అడిగింది. దానికి ప్రవక్త ﷺ చెప్పారు: "**అవును, నీవు వారి కొరకు ఖర్చు చేస్తున్నదాని ప్రతిఫలం నీకు తప్పక లభిస్తుంది**". (బుఖారి 5369, ముస్లిం 1001).

మనం మన భార్యపిల్లలపై ఖర్చు చేయని రోజంటు ఏదైనా ఉంటుందా? కావలసిందేమిటంటే మనం సర్వ లోకాల ప్రభువైన అల్లాహ్‌తో పుణ్యాన్నాశించాలి. ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు:

(إِنَّكَ لَنْ تُنْفِقَ نَفَقَةً تَبْتَغِي بِهَا وَجْهَ اللهِ إِلَّا أُجِرْتَ عَلَيْهَا حَتَّى مَا تَجْعَلُ فِي فَمِ امْرَأَتِكَ).

**"నీవు అల్లాహ్ ప్రసన్నత కోరుతూ ఖర్చు చేసే ప్రతీదానికి నీకు తప్పకుండా పుణ్యం లభిస్తుంది. చివరికి నీవు నీ భార్య నోటికందించే దాని(ముద్ద, గుటక)పై కూడా నీకు పుణ్యం దొరుకుతుంది".** (బుఖారి 56, ముస్లిం 1628).

అల్లాహ్ నీ ఉపాధిలో వృద్ధి చేసి ఉంటే నీవు స్వయం నీపై మరియు దేశ, విదేశాల్లో ఉన్న నీ సోదరులపై ఎక్కువైనా, తక్కువైనా శుభప్రదమైన ఖర్చు చేస్తూ ఉండడంలో పిసినారితనం వహించకు.

తక్కువదాని ఉదాహరణ ఒక మస్జిద్ ఇమాం ఇలా ప్రస్తావించాడు: మస్జిద్ శుభ్రపరిచే పనిమనుషుల్లో ఒకరి విషయం చాలా గొప్పగా ఉంది; అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయుటకు ఎప్పుడు చెప్పినా వెంటనే అంగీకరించి, తాను స్వయంగా ఆర్థికంగా బలహీనుడు, దీనుడయినప్పటికీ వెనకాడకుండా అతని శక్తి ప్రకారంగా అర్ధ రూపాయి దానం చేసేవాడు.

కేవలం అర్థ రూపాయి!! జాగ్రత్త! చాలా తక్కువే కదా అన్న హీనభావం నీలో కలగకూడదు. నిశ్చయంగా అల్లాహ్ వద్ద దాని విలువ చాలా గొప్పగా ఉంది. ఎందుకో నీకు తెలుసా? ఎందుకనగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం ఇలా చెప్పారు:

(مَنْ تَصَدَّقَ بِعَدْلِ تَمْرَةٍ مِنْ كَسْبٍ طَيِّبٍ وَلَا يَقْبَلُ اللهُ إِلَّا الطَّيِّبَ وَإِنَّ اللهَ يَتَقَبَّلُهَا بِيَمِينِهِ ثُمَّ يُرَبِّيهَا لِصَاحِبِهِ كَمَا يُرَبِّي أَحَدُكُمْ فَلُوَّهُ حَتَّى تَكُونَ مِثْلَ الْجَبَلِ).

**"అల్లాహ్ ధర్మసమ్మతమైన సంపాదన (నుండి ఇచ్చే దానాల్ని) మాత్రమే స్వీకరిస్తాడు. అందుకే ఎవరైనా ధర్మసమ్మతమైన సంపాదన నుండి ఖర్జూరపుటంత వస్తువేదైనా దానం చేస్తాడో అల్లాహ్ దానిని కుడి చేత్తో అందుకొని మీరు గుర్రపు పిల్లను పెంచి పెద్ద చేసినట్లుగా దానిని దానం చేసినవాడి కోసం పెంచుతాడు. అలా పెరుగుతూ చివరకు అది పర్వతమంత పెద్దదిగా అయిపోతుంది". (బుఖారి 1410).**

అది అర్థ రూపాయి మాత్రమే.. కాని అల్లాహ్ ఆజ్ఞతో నరకాగ్ని నుండి రక్షణకై గొప్ప కారణం కావచ్చు. నాతో పాటు మీరు కూడా

ప్రవక్త ఈ ప్రవచనం గుర్తు చేసుకోలేరా?

(اتَّقُوا النَّارَ وَلَوْ بِشِقِّ تَمْرَةٍ)

**"మిమ్మల్ని మీరు నరకం నుండి కాపాడుకోండి, ఒక ఖర్జూరపు ముక్క (దానం)తోనైనా సరే".** (బుఖారి 1417).

మనం నింపాదిగా అడుగులు ముందుకేస్తూ ఒక స్వచ్ఛంద సేవ సంస్థ వైపుకెళ్దాము, అక్కడ ఓ దాతృత్వ దృశ్యాన్ని వీక్షిద్దాము: పండుగకు ఒకరోజు ముందు రాత్రి వేళ అక్కడి ఒక అధికారి వద్దకు పది సంవత్సరాలు కూడా దాటని ఒక అబ్బాయి వచ్చి సుమారు రెండు వందల రూపాలు దానం చేస్తాడు. ఎంతో ఆశ్చర్యంతో 'నీకీ డబ్బులు ఎక్కడివి, మేము వీటిని ఏమి చేయాలి' అని అతను అడుగుతాడు. అబ్బాయి ఇలా సమాధానమిస్తాడు: ఈ డబ్బులు నాకు నా తండ్రి పండుగ కొరకు బట్టలు ఖరీదు చేసుకోమని ఇచ్చాడు. అయితే ఈ డబ్బులతో అనాధ అబ్బాయి ఎవరైనా పండుగ సందర్భంగా తన కొరకు కొత్త బట్టలు ఖరీదు చేసుకుంటే బాగుంటుందని నా కోరిక. ఇక పోతే నాకు నా శరీరంపై ఉన్న ఈ బట్టలే చాలు అని అన్నాడు.

అల్లాహ్ మరింత సద్భాగ్యం ప్రసాదించుగాక ఆ ఇంటివారికి ఎందులోనైతే నీవు పెరుగుతున్నావో ఎవరి ఒడిలో నీవు పెద్దగవు-తున్నావో! అల్లాహ్ ఇహపరాల్లో నిన్ను వారి కళ్ళకు చల్లదనంగా చేయుగాక.

ప్రియపాఠకుడా! ఒకవేళ నీవు ఎక్కువ ధనం గలవాడివై ఉంటే అనస్ బిన్ మాలిక్ ﷺ ఉల్లేఖించిన సంఘటనను గుర్తు చేసుకో:

كَانَ أَبُو طَلْحَةَ أَكْثَرَ الْأَنْصَارِ بِالْمَدِينَةِ مَالًا مِنْ نَخْلٍ وَكَانَ أَحَبُّ أَمْوَالِهِ إِلَيْهِ بَيْرُحَاءَ وَكَانَتْ مُسْتَقْبِلَةَ الْمَسْجِدِ وَكَانَ رَسُولُ اللهِ ﷺ يَدْخُلُهَا وَيَشْرَبُ مِنْ مَاءٍ فِيهَا طَيِّبٍ قَالَ أَنَسٌ فَلَمَّا أُنْزِلَتْ هَذِهِ الْآيَةُ ﴿لَنْ تَنَالُوا الْبِرَّ حَتَّى تُنْفِقُوا مِمَّا تُحِبُّونَ﴾ قَامَ أَبُو طَلْحَةَ إِلَى رَسُولِ اللهِ ﷺ فَقَالَ يَا رَسُولَ اللهِ إِنَّ اللهَ تَبَارَكَ وَتَعَالَى يَقُولُ ﴿لَنْ تَنَالُوا الْبِرَّ حَتَّى تُنْفِقُوا مِمَّا تُحِبُّونَ﴾ وَإِنَّ أَحَبَّ أَمْوَالِي إِلَيَّ بَيْرُحَاءَ وَإِنَّهَا صَدَقَةٌ لِلَّهِ أَرْجُو بِرَّهَا وَذُخْرَهَا عِنْدَ اللهِ فَضَعْهَا يَا رَسُولَ اللهِ حَيْثُ أَرَاكَ اللهُ قَالَ: فَقَالَ رَسُولُ اللهِ ﷺ: (بَخٍ ذَلِكَ مَالٌ رَابِحٌ ذَلِكَ مَالٌ رَابِحٌ وَقَدْ سَمِعْتُ مَا قُلْتَ وَإِنِّي أَرَى أَنْ تَجْعَلَهَا فِي الْأَقْرَبِينَ) فَقَالَ أَبُو طَلْحَةَ: أَفْعَلُ يَا رَسُولَ اللهِ فَقَسَمَهَا أَبُو طَلْحَةَ فِي أَقَارِبِهِ وَبَنِي عَمِّهِ.

మదీనాలోని అన్సార్ ముస్లిములలో అందరికంటే ఎక్కువ ఖర్జూరపు తోటల సంపద కలిగి ఉన్న వ్యక్తి అబూ తల్హాయే ఉండెరి. తన సంపదలో ఆయనకు 'బైరుహా' అనే తోటంటే చాలా ఇష్టం. అది మస్జిదె నబవికి ఎదురుగా ఉండేంది. ప్రవక్త ﷺ కూడా ఆ తోటలోకి వెళ్తుండేవారు. అక్కడ లభించే మంచి నీళ్ళు త్రాగేవారు. ﴿మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు దానం చేయనంత వరకు మీరు పుణ్య స్థాయికి చేరుకోలేరు﴾ అనే అల్లాహ్ ఆయతు అవతరించినప్పుడు అబూ తల్హా లేచి, 'ప్రవక్తా! ﴿మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు దానం చేయనంత వరకు మీరు పుణ్య స్థాయికి చేరుకోలేరు﴾ అనే ఆయతు అల్లాహ్ మీపై అవతరింప

జేశాడు. నా సంపద మొత్తంలో 'బైరుహా' తోట నాకు అత్యంత ప్రీతికరమైనది. అందుకు నేను దానిని అల్లాహ్ కోసం దానం చేస్తున్నాను. దానిపై నాకు పుణ్యం లభిస్తుందని, అల్లాహ్ వద్ద అది నిలువచేసి ఉంచబడుతుందని ఆశిస్తున్నాను. కనుక ప్రవక్తా! మీరు దీనిని అల్లాహ్ మీకు చూపిన పద్ధుల్లో వినియోగించండి' అని అన్నారు. అప్పుడు ప్రవక్త ﷺ **"ఓహో! ఇదెంతో లాభదాయకమైన సంపద, నిజంగా ఇది ఎంతో లాభదాయకమైన సంపద. ఇప్పుడు నువ్వన్న మాటలన్నీ నేను విన్నాను. అయితే నీవు దానిని నీ బంధువుల్లో పంచిపెడితే బాగుంటుందని నేను భావిస్తున్నాను"** అని అన్నారు. దానికి అబూ తల్హా 'నేను అలాగే చేస్తాను ప్రవక్తా!' అని అన్నారు. అన్న ప్రకారమే ఆయన దానిని తన బంధువులకు, పెద్దనాన్న, చిన్నాన్న పిల్లలకు పంచిపెట్టారు". (బుఖారి 1461).

ప్రియసోదరా! దైవదూతలు ఎవరి కొరకు దుఆ చేస్తారో వారిలో ఒక్కనివి నీవు అయిపో:

(اللَّهُمَّ أَعْطِ مُنْفِقًا خَلَفًا)

**"ఓ అల్లాహ్! నీ (మార్గంలో) దానం చేసేవారికి నీవు వెంటనే మరింత ప్రసాదించు"**. (బుఖారి 1442, ముస్లిం 1010).

ప్రియసోదరా! అల్లాహ్ ఎవరిపై ఖర్చు చేస్తాడో వారిలో ఒకనివి నీవు ఐపో, ఆయనే స్వయంగా ఒక హదీసె ఖుదుసిలో ఇలా చెప్పాడు:

(أَنْفِقْ يَا ابْنَ آدَمَ أُنْفِقْ عَلَيْكَ)

**"ఆదము కుమారా నీవు ఖర్చు చేయి నేను నీపై ఖర్చు చేస్తాను".** (బుఖారి 5352).

ప్రియసోదరా! నీవు దానం చేసిందే నీ కొరకు మిగిలి ఉండేది. అది అంతం అయ్యేది కాదు. ఏదైతే నీవు ఖర్చు చేయకుండా ఆపి ఉంచుతావో అదే నిజానికి నీకు కానిది అని నమ్ము.

عَنْ عَائِشَةَ ﵂ أَنَّهُمْ ذَبَحُوا شَاةً فَقَالَ النَّبِيُّ ﷺ: (مَا بَقِيَ مِنْهَا؟) قَالَتْ: مَا بَقِيَ مِنْهَا إِلَّا كَتِفُهَا قَالَ: (بَقِيَ كُلُّهَا غَيْرَ كَتِفِهَا).

ఆయిషా ﵂ ఉల్లేఖనం ప్రకారం: వారు ఓ మేకను కోశారు. (దాని మాంసంలో చాలా భాగం ప్రజలకు పంచి పెట్టారు). ఆ సందర్భంగా ప్రవక్త ﷺ ఆయిషా ﵂తో **"ఆ మాంసంలో ఇంకా ఎంత మిగిలి ఉంది?"** అని అడిగారు. 'అంతా అయిపోయింది, ఒక్క భుజ భాగం మాత్రమే మిగిలి ఉంది అని చెప్పారామె. దానికాయన "(కాదు) **ఆ భుజ భాగం తప్ప తతిమ్మా మాంసమంతా మిగిలి ఉంది"** అని చెప్పారు. (ఇమాం తిర్మిజి దీనిని ఉల్లేఖించి ఇది సహీ హదీసు అని చెప్పారు).

కాదు.. మనం దానం చేసింది మిగిలి ఉండడమే కాదు. అది పెరుగుతూ ఉంటుంది. ప్రవక్త ﷺ చెప్పారు:

(مَا نَقَصَتْ صَدَقَةٌ مِنْ مَالٍ)

**"దానధర్మాలు ఎప్పుడూ సంపదలో లోటు ఏర్పరచవు".** (ముస్లిం 2588).

ధర్మప్రచారంలో ఉన్న నా సోదరుడు డా. ఖాలిద్ బిన్ సఊద్ అల్ హులైబీ తెలిపాడు: దాతృత గుణంగల ఒక పెద్ద వ్యాపారి అహ్సా పట్టణంలోని గొప్ప ధనవంతుల్లోని ఒకరు షేఖ్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అజీజ్ అన్నుఐమ్ ﵀ ఇలా చెప్పేవారు: నేను అల్లాహ్ మార్గంలో ఏది ఖర్చు చేసినా, దాని ఘనత వల్ల అందులో చాలా శుభం నా కళ్ళార చూసేవాడిని.

ఈ హదీసుపై శ్రద్ధ వహించు, ఇది ఈ సుందర వనం ఫలాల్లోని ఓ ఫలాన్ని నీకు అతి చేరువుగా చేస్తుంది:

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (بَيْنَا رَجُلٌ بِفَلَاةٍ مِنْ الْأَرْضِ فَسَمِعَ صَوْتًا فِي سَحَابَةٍ اسْقِ حَدِيقَةَ فُلَانٍ فَتَنَحَّى ذَلِكَ السَّحَابُ فَأَفْرَغَ مَاءَهُ فِي حَرَّةٍ فَإِذَا شَرْجَةٌ مِنْ تِلْكَ الشِّرَاجِ قَدْ اسْتَوْعَبَتْ ذَلِكَ الْمَاءَ كُلَّهُ فَتَتَبَّعَ الْمَاءَ فَإِذَا رَجُلٌ قَائِمٌ فِي حَدِيقَتِهِ يُحَوِّلُ الْمَاءَ بِمِسْحَاتِهِ فَقَالَ لَهُ يَا عَبْدَ اللهِ مَا اسْمُكَ قَالَ فُلَانٌ لِلِاسْمِ الَّذِي سَمِعَ فِي السَّحَابَةِ فَقَالَ لَهُ يَا عَبْدَ اللهِ لِمَ تَسْأَلُنِي عَنْ اسْمِي فَقَالَ إِنِّي سَمِعْتُ صَوْتًا فِي السَّحَابِ الَّذِي هَذَا مَاؤُهُ يَقُولُ اسْقِ حَدِيقَةَ فُلَانٍ لِاسْمِكَ فَمَا تَصْنَعُ فِيهَا قَالَ أَمَّا إِذْ قُلْتَ هَذَا فَإِنِّي أَنْظُرُ إِلَى مَا يَخْرُجُ مِنْهَا فَأَتَصَدَّقُ بِثُلُثِهِ وَآكُلُ أَنَا وَعِيَالِي ثُلُثًا وَأَرُدُّ فِيهَا ثُلُثَهُ) و في رواية: (وَأَجْعَلُ ثُلُثَهُ فِي الْمَسَاكِينِ وَالسَّائِلِينَ وَابْنِ السَّبِيلِ)

ప్రవక్త ﷺ తెలిపారని అబూ హురైరా ﷺ ఉల్లేఖించారు: "ఒక వ్యక్తి ఓ మైదానం గుండా వెళ్తుండగా ఏదో ఓ మేఘం నుంచి "ఫలానా వ్యక్తి తోటలో వర్షం కురిపించు" అన్న శబ్దం వినపడింది. మళ్ళీ ఆ

మేఘం పక్కకు జరిగి ఓ నల్లని రాతి నేలపై కురిసింది. (దాంతో చిన్న చిన్న కాల్వలు ఏర్పడ్డాయి) చివరకు ఒక (పెద్ద) కాలువ మిగతా కాలువలన్నిటిని తనలో కలుపుకొని ప్రవహించసాగింది. ఆయన కూడా ఆ ప్రవాహం వెంట నడవసాగాడు. అటు ఓ మనిషి పారతో తన తోటకు నీళ్ళు కడుతున్నాడు. 'ఓ దైవ దాసుడా! నీ పేరేమిటి అని అతడ్ని అడిగాడు. ఫలాన పేరు అని ఇతను మేఘంలో విన్నపేరే అతడు చెప్పాడు. 'ఓ దైవదాసుడా! నా పేరెందుకు అడుగుతున్నావు' అని అతడడిగాడు. ఇతడన్నాడు: నీవు చెప్పిన పేరే చెబుతూ ఫలాన తోటలో వర్షం కురిపించు అని నేను ఏ మేఘంలో విన్నానో దాని నీళ్ళే ఇవి. అయితే అసలు నీవు చేస్తున్న పనేమిటి? అతడన్నాడు: నీవు అడిగావు గనక చెబుతున్నాను: పంట పండిన తర్వాత నేను దాని అంచనా వేసుకొని, మూడో వంతు భాగం దానం చేస్తాను. మరో మూడో వంతు నేను, నా ఆలుబిడ్డలు తినడానికి (ఉంచుకుంటాను). మరో మూడో వంతు తిరిగి విత్తనంగా వేయుటకు ఉపయోగిస్తాను". మరో ఉల్లేఖనంలో ఉంది: "నేను మూడో వంతును పేదవాళ్ళల్లో, అడిగేవారిలో మరియు బాటసారుల్లో దానం చేస్తాను". (ముస్లిం 2984).

దానధర్మాలు చేయడం కూడా ఓ సద్గుణమే. ఎక్కడైతే అవసరం, బీదరికం ఉందో అక్కడ దాని అందం మరీ పెరుగుతుంది. అందులో దాతృత్వం మరియు ప్రాధాన్యత గుణాలు కలసి ఏకమవుతాయి. అత్యంత దాతృతుడు, మహోపకారుడైన అల్లాహ్ స్వయంగా ఆశ్చర్య(సంతోష)పడ్డాడన్న హదీసు ఒకటి శ్రద్ధగా చదువు: అబూ

హురైరా ﷺ దానిని ఉల్లేఖించారు: ఒక వ్యక్తి ప్రవక్త ﷺ వద్దకు వచ్చి 'నేను తిండి లేక పరితపిస్తున్నాను' అని చెప్పాడు. అందుకు ప్రవక్త ﷺ తమ ఒక భార్యకు ఈ వార్త పంపారు. 'మిమ్మల్ని సత్య ధర్మం ఇచ్చిపంపిన అల్లాహ్ సాక్షిగా! నా దగ్గర నీళ్ళు తప్ప మరేమీ లేదు" అని ఆమె చెప్పించింది. తర్వాత మరో భార్య వద్దకు పంపారు. ఆమె కూడా అలాగే జవాబు చెప్పింది. చివరికి ఆయన భార్యలందరూ "మిమ్మల్ని సత్యధర్మం తో పంపిన అల్లాహ్ సాక్షిగా! నా దగ్గర నీళ్ళు తప్ప మరేమీ లేదు" అనే చెప్పారు. అప్పుడు ప్రవక్త ﷺ తమ సహచరులనుద్దేశించి "**ఈ రాత్రి ఇతనికి ఆతిథ్యమిచ్చే వారెవరైనా మీలో ఉన్నారా**" అని అడిగారు. ఒక అన్సార్ వ్యక్తి లేచి, నేను ఇస్తాను ప్రవక్తా! అని అన్నారు. ఆయన అతడ్ని తనింటికి తీసుకెళ్ళాడు. తన భార్యతో 'ఇతను ప్రవక్తగారి అతిథి, ఇతనికి మంచి ఆతిథ్యమివ్వాలి' అని చెప్పాడు. మరో ఉల్లేఖనంలో ఉంది: 'ఇంట్లో భోజనానికి ఏదైనా ఉందా' అని తన భార్యను అడిగారు. దానికి ఆమె 'పిల్లలకు సరిపోయేంత మాత్రమే ఉంది' అని చెప్పింది. అప్పుడాయన చెప్పారు: రాత్రి భోజనం నుండి పిలవాళ్ళ మనస్సు మళ్ళించు. ఎప్పుడు వారు రాత్రి భోజనం కోరుతారో అప్పుడు వారిని పడుకోబెట్టు. ఇక అతిథి ఇంట్లోకి రాగానే (అన్నం వడ్డించి, తినేముందు) దీపం ఆర్పెయ్యి. ఆయన ముందు మనం కూడా అన్నం తిన్నట్లు నటిద్దాం. అందరూ భోజనానికి కూర్చున్నారు. (ఆమె దీపం ఆర్పేసింది) వచ్చిన అతిథి (కడుపునిండా) భోజనం చేశాడు. కాని ఆ దంపతులు మాత్రం పస్తుండిపోయారు. ఆ అన్సార్ సహచరుడు మరునాడు ఉదయం ప్రవక్త ﷺ వద్దకు వెళ్ళగా ఆయన ﷺ ఇలా చెప్పారు:

(قَدْ عَجِبَ اللهُ مِنْ صَنِيعِكُمَا بِضَيْفِكُمَا اللَّيْلَةَ)

**"నిశ్చయంగా రాత్రి మీరు మీ అతిథికి చేసిన సేవ చూసి అల్లాహ్ చాలా సంతోషించాడు".** (ముస్లిం 2054).

ఈ సమాజం ప్రవక్త ﷺ చూపిన సద్గుణాలపై శిక్షణపొందిన, స్వచ్ఛమైన చెలమ నుండి ఆస్వాదించిన సమాజం. అహం, స్వార్థం అంటే తెలియని సమాజం. ఇదిగో; సమాజంలో ఒక రకమైన సమాజాన్ని వారిలో ఉన్న ఆదర్శవంతమైన ఉత్తమ గుణాన్ని ప్రవక్త ﷺ ప్రశంసించారు. ఆ మనుగడపై గనక నేటి అనుచర సంఘం నడిచి ఉంటే వారిలో ఒక్క బీదవాడు అంటూ ఉండడు. వారు అష్అరీ తెగకు చెందినవారు. వారి గురించే ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

(إِنَّ الْأَشْعَرِيِّينَ إِذَا أَرْمَلُوا فِي الْغَزْوِ أَوْ قَلَّ طَعَامُ عِيَالِهِمْ بِالْمَدِينَةِ جَمَعُوا مَا كَانَ عِنْدَهُمْ فِي ثَوْبٍ وَاحِدٍ ثُمَّ اقْتَسَمُوهُ بَيْنَهُمْ فِي إِنَاءٍ وَاحِدٍ بِالسَّوِيَّةِ فَهُمْ مِنِّي وَأَنَا مِنْهُمْ)

**"అష్అరీ తెగవాళ్ళు యుద్ధరంగంలో ఉన్నప్పుడు వారి ఆహార పదార్థాలు అయిపోవస్తే లేదా (స్వస్థలం) మదీనాలో ఉన్నప్పుడు తమ ఆలుబిడ్డల ఆహారపదార్థాల్లో కొరత ఏర్పడితే ఎవరి వద్ద ఏ కొంత ఆహారం ఉన్నా వారు దాన్ని ఒక వస్త్రంలో పోగుచేస్తారు. మళ్ళీ ఒక పాత్రతో అందరూ సమానంగా వాటిని పంచుకుంటారు. అందుకే వారు నాతో పాటు ఉన్నారు. నేను వారితో పాటు ఉన్నాను".** (బుఖారి 2486, ముస్లిం 2500).

జాగ్రత్తా! ఓ ఉదారుడా! నిరాశ నిస్పృహలు నీపై తిష్టవేయ-కుండా జాగ్రత్తగా ఉండు. ఇప్పటికీ ఈ అనుచర సంఘంలో ప్రవక్త అడుగుజాడల్లో, పూర్వపు పుణ్యపురుషుల బాటలో నడిచే ఉపకా-రులున్నారు. ప్రతి చోట మన బలహీన సోదరుల కొరకు విరాళాల మరియు దానాల ఉద్యమాలు మనం ఎన్నటికీ మరవలేము. విరాళాల, దానాల ఈ రకాల్ని చూసి మనస్సు సంతోషిస్తుంది, హృదయం ఆనందిస్తుంది. వీటిని చూసేవాడు, వాస్తవానికి ఇవి భూమ్మీద ఓ మంచి రక్షక విధానం అని మరియు భూవాసుల శాంతి క్షేమాల రహస్యమని గ్రహించగలుగుతాడు. అల్లాహ్‌కే సర్వ స్తోత్రాలు, కృతజ్ఞతలు.

రెండు సంఘటనలు నన్ను చాలా ఆశ్చర్యపరచాయి. వాటిని షేఖ్ అలీ తంతావీ ﵀ "జిక్రయాత్" అన్న తన రచనలోని భూమిక-లో ప్రస్తావించాడు: మా తండ్రిగారి అధ్యాపకులు షేఖ్ సలీమ్ అల్ మసూతీ ﵀ స్వయంగా ఎంతో బీదవారైనప్పటికీ ఏ ఒక్క బీదవాడిని ఎప్పుడూ నెట్టలేదు. అతను ఓ చొక్కా ధరించి బైటికి వెళ్ళేవారు, దారిలో చలితో వణికిపోతున్న ఓ మనిషిని చూసి ఆ చొక్కా అతనికి ఇచ్చేసి, తాను కేవలం లాగు మీద ఇంటికి తిరిగి వచ్చేవారు. ఒక్కోసారి తన ఆలుబిడ్డలతో కలసి భోజనం చేస్తుండగా వారు తింటూ ఉన్న ఆహారపదార్థాలు తీసి ఇంటి ముందు వచ్చిన భిక్షకునికి ఇచ్చేవారు. ఒకసారి రమజానులో ఇఫ్తార్ గురించి తినుత్రాగు పదార్థాలు (దస్తర్ ఖ్వాన్ మీద) పెట్టి సైరన్ గురించి వేచిస్తుండగా ఒక భిక్షకుడు వచ్చి తనకు తన ఆలుబిడ్డలకు తినడానికి ఏమీ లేదు అని ప్రమాణాలు చేశాడు. షేఖ్ తన ఆవిడ

అశ్రద్ధను గమనించి ఇఫ్తార్ గురించి వడ్డించిన మొత్తం ఆహారం అతనికిచ్చేశారు. కాని ఆవిడ చూసి అరవడం, విలపించడం మొదలెట్టి, నీ దగ్గరే కూర్చోను పో! అని ప్రమాణం చేసింది. ఆయన గారు మౌనంగా ఉన్నారు. అర్ధ గంట కూడా గడవక ముందే ఎవరో తలుపు తట్టుతున్న శబ్దం విన్నారు. చూసే సరికి ఒక వ్యక్తి పెద్ద పళ్ళెం ఎత్తుకువస్తున్నాడు. అందులో ఎన్నో రకాల తినుభండారాలు, స్వీట్లు, ఫలాలున్నాయి. ఏమిటి? అని అడిగితే, ఇక్కడి మన నగర పాలకుడు కొంతమంది పెద్దమనుషులను ఆహ్వానించాడు. వారు రానట్లుగా విన్నవించుకోగా, ఆయన కోపంతో నేనూ తినను అని ప్రమాణం చేసి ఇదంతా షేఖ్ సలీం అల్ మసూతీ ఇంటికి తరలించండని ఆదేశించాడు అని వారు చెప్పారు.

రెండవ సంఘటన: ఒక ఆడపడచు సంఘటన. ఆమె కొడుకు ఏదో ప్రయాణానికి వెళ్ళాడు. ఒకరోజు ఆమె తినడానికి కూర్చుంది. ఆమె ముందు ఓ రొట్టె ముక్క, దానికి సరిపడు కొంత కూర ఉంది. అంతలోనే ఒక భిక్షకుడు వచ్చాడు. అందుకు ఆమె తన నోట్లోకి తీసుకుపోయే ముద్దను ఆపేసి, అతనికిచ్చేసింది. తాను పస్తుండి పోయింది. ఆమె కొడుకు ప్రయాణం నుండి తిరిగి వచ్చాక ప్రయాణంలో చూసిన విషయాల్ని చెప్పసాగాడు. అన్నిట్లోకెల్ల చాలా ఆశ్చర్యకరమైన సంఘటన ఒకటేమిటంటే: ఒక దారిలో ఓ పులి నన్ను ఒంటరిగా చూసి వెంబడించింది. నేను పరుగులు తీశాను. ఒక్కసారి కొంచెం దగ్గరున్నప్పుడు అమాంతం దూకి నా మీద పడింది. ఇక నేను దాని నోట్లో పోయానని భావిస్తున్న వేళ

ఒక మనిషి తెల్లని దుస్తుల్లో నా ముందుకు వచ్చి నన్ను పులి నుండి విడిపించి "ముద్దకు బదులు ముద్ద" అన్నాడు. కాని ఏమిటుద్దేశ్యం నాకు అర్థం కాలేదు. అప్పుడే అతని తల్లి సంఘటన జరిగిన రోజు, సమయం అడిగింది. అదే సమయానికి ఇక్కడ తల్లి బీదవానికి దానం చేసిన వేళ. తన నోట్లోకి పోయే ముద్దను వెనక్కి తీసుకొని అల్లాహ్ మార్గంలో దానం చేసింది. ఇలా తన కొడుకు పులి నోట్లో నుండి బయటికి తీయబడ్డాడు. ఇక్కడికి షేఖ్ తంతావీ మాట సమాప్తమయింది.

ఓ! ఇంతనా పిసినారితనం? పిసినారితనం, పిసినారిని అవమానం, అవహేళన పాలు జేస్తుంది. దాని పర్యవసానం వినాశకరం. దాని వాసన దుర్గంధమైనది. వ్యక్తిగతంగాగాని, జాతియపరంగాగాని అది వినాశనం పాలుజేస్తుంది. సత్యసంధులైన ప్రవక్త మహానీయ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

(اتَّقُوا الشُّحَّ فَإِنَّ الشُّحَّ أَهْلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ حَمَلَهُمْ عَلَى أَنْ سَفَكُوا دِمَاءَهُمْ وَاسْتَحَلُّوا مَحَارِمَهُمْ)

**"పిసినారితనానికి బహుదూరంగా ఉండండి. ఈ పిసినారితనమే మీకు పూర్వం గతించినవారిని సర్వనాశనం చేసింది. తమవారి రక్తం చిందించేందుకు, నిషిద్ధ విషయాల్ని ధర్మసమ్మతం(హలాల్) గా చేసుకోవడానికి ప్రేరేపించింది".** (ముస్లిం 2578).

❋ ❋ ❋

# చతుర్థ వనం

## కరుణ, కటాక్షాలు

మల్లె మరియు గులాబీ లాంటి సువాసన ఈ వనం వెదజల్లుతుంది. తాజాగా దాని కొమ్మలు కరుణగల హృదయుల ముందు వంగి ఉంటాయి. ఆ హృదయాలు కరుణామయుడైన అల్లాహ్ ముందు నమ్రతతో ఉండే విధంగా శిక్షణ పొంది ఉన్నాయి. అందుకే అవి తమ ప్రభువు కరుణను మరియు దయను కోరుతూ ఆయన సృష్టి పట్ల మెత్తగా, దాసుల పట్ల మృదువుగా ఉన్నాయి.

"కరుణామయులు", ఇలాగే మన ప్రభువు మనల్ని నిర్వచించాడు. మనం సానుభూతి చెలమ దగ్గర మేశాము, మరియు దయాగుణ చెలమ నీటి త్రాగాము.

﴿ مُحَمَّدٌ رَسُولُ اللهِ وَالَّذِينَ مَعَهُ أَشِدَّاءُ عَلَى الْكُفَّارِ رُحَمَاءُ بَيْنَهُمْ تَرَاهُمْ رُكَّعًا سُجَّدًا يَبْتَغُونَ فَضْلًا مِنَ اللهِ وَرِضْوَانًا ﴾ [الفتح:٢٩]

﴿ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త. ఆయన వెంట ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినులుగానూ ఉంటారు, పరస్పరం కరుణామయులుగానూ ఉంటారు. నీవు వారిని చూసినప్పుడు, వారు రుకూ సజ్దాలలో, అల్లాహ్ అనుగ్రహాన్నీ, ఆయన ప్రసన్నతనూ అర్థించటంలో నిమగ్నులై ఉండటం కనిపిస్తుంది﴾. (ఫత్హ్ 48: 29 ).

ఇదిగో కారుణ్యమూర్తి ప్రవక్త ﷺ ఊపిరాడుతున్న ఓ చంటి పాపను తమ చేతుల్లో తీసుకున్నారు. ఏ క్షణంలోనైనా ప్రాణం

పోతుందన్న పరిస్థితిలో వున్న ఆ అబ్బాయిని చూసి ప్రవక్త చక్షువుల్లో కన్నీరు కారాయి. ఇది గమనించిన సఅద్ 'ప్రవక్తా! ఇదేమిటి? అని అడిగారు. అప్పుడు ప్రవక్త ﷺ చెప్పారు:

(هَذِهِ رَحْمَةٌ جَعَلَهَا اللهُ فِي قُلُوبِ عِبَادِهِ وَإِنَّمَا يَرْحَمُ اللهُ مِنْ عِبَادِهِ الرُّحَمَاءَ)

**"ఇది కారుణ్యం. అల్లాహ్ తన దాసుల హృదయాల్లో దీనిని పెట్టాడు. తన దాసుల్లో కరుణామయులైన వారిని అల్లాహ్ కరుణిస్తాడు".** (బుఖారి 1384, ముస్లిం933).

అల్లాహ్ నిన్ను కాపాడుగాకా! తెలుసుకో: కారుణ్యం స్వర్గానికి బాట. ఇతర బాటల్లో కెల్లా మరీ అందమైన బాట. ఎలా కాదు? ఒక మనిషి గుండెలో ఉన్న ఈ కారుణ్యం కారణంగానే అల్లాహ్ అతడ్ని స్వర్గంలో ప్రవేశింపజేశాడు. ఆ కారుణ్యం వల్ల అతడు ఏమి చేశాడు? రండి, సత్యసంధులైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నోట సంక్షిప్త వాక్యాల్లో ఈ సంఘటన వివిరాలు చదువుదాము:

(بَيْنَا رَجُلٌ يَمْشِي فَاشْتَدَّ عَلَيْهِ الْعَطَشُ فَنَزَلَ بِئْرًا فَشَرِبَ مِنْهَا ثُمَّ خَرَجَ فَإِذَا هُوَ بِكَلْبٍ يَلْهَثُ يَأْكُلُ الثَّرَى مِنْ الْعَطَشِ فَقَالَ لَقَدْ بَلَغَ هَذَا مِثْلُ الَّذِي بَلَغَ بِي فَمَلَأَ خُفَّهُ ثُمَّ أَمْسَكَهُ بِفِيهِ ثُمَّ رَقِيَ فَسَقَى الْكَلْبَ فَشَكَرَ اللهُ لَهُ فَغَفَرَ لَهُ) قَالُوا: يَا رَسُولَ اللهِ! وَإِنَّ لَنَا فِي الْبَهَائِمِ أَجْرًا؟ قَالَ: (فِي كُلِّ كَبِدٍ رَطْبَةٍ أَجْرٌ).

**"ఒక వ్యక్తి ఓ దారి గుండా నడచి పెళ్తుండగా అతనికి విపరీతంగా దాహం కలిగింది. ఒక బావిలో దిగి నీళ్ళు త్రాగి బైటికి వచ్చేశాడు.**

**అంతలోనే ఓ కుక్క నాలుక వెళ్ళబెట్టి బురదమట్టిని నాకుతూ (కనబడింది). 'నేను దప్పికతో అల్లాడిపోయినట్లు ఈ కుక్క కూడా బాధపడుతుందేమో' అనుకొని (మళ్ళీ బావిలో దిగి) తన మేజోడు-ను నీటితో నింపి, దాన్ని నోటితో పట్టుకొని పైకి తెచ్చాడు. ఆ నీరు కుక్కకు త్రాపించాడు. అప్పుడు అల్లాహ్ అతను చేసిన పనిని మెచ్చుకొని అతన్ని క్షమించాడు.** సహచరులు ఈ వృత్తాంతం విని 'ప్రవక్తా! భూతదయపై కూడా మాకు పుణ్యం లభిస్తుందా? అని అడిగారు. ప్రవక్త ﷺ ఇలా సమాధానమిచ్చారు: **"తడి కాలేయం (అంటే ప్రతి ప్రాణం) గల జీవికి చేసే మేలుకు మీకు పుణ్యం లభిస్తుంది.** (బుఖారి 2363, ముస్లిం 2244).

అహ్! కర్కశ నోరు మరియు కఠిన హృదయుల సంగతే విచిత్రం!! అతని వద్ద ఏ మనిషికి కరుణా కటాక్షాలు లభించవు. చివరికి అతని పెదవులపై చిన్నటి మందహాసమైనా కానరాదు. ఇలాంటి వాడు నోరులేని జీవులపై ఏ దయచూపగలడు? మహా దుస్థితి అతనిది. ఇలాంటి మానవుల దుస్థితి, దురదృష్టం గురించి నేను లేదా నువ్వు కాదు తీర్పు చేసింది? కారుణ్యమూర్తి ﷺ తీర్పు చేశారు.

(لَا تُنْزَعُ الرَّحْمَةُ إِلَّا مِنْ شَقِيٍّ).

**"దురదృష్టుని నుండే కారుణ్యం తీసుకోబడుతుంది".** (అహ్మద్, తిర్మిజి 1923. దీని సనద్ హసన్. అబూ దావూద్ 4942).

నరకాగ్ని కంటే మించిన దురదృష్టం ఇంకేమైనా ఉంటుందా? ఒక స్త్రీ అతి చెడ్డ స్థానమైన నరకానికి ఆహుతి అవుతుంది. కారుణ్య

స్వభావం ఆమె చీకటి హృదయంలో నిరంకుశం మరియు కఠినత్వంలో మారింది. ఆమె దుష్ఫలిత సమాచారం మన ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలుపుతున్నారు:

(عُذِّبَتْ امْرَأَةٌ فِي هِرَّةٍ سَجَنَتْهَا حَتَّى مَاتَتْ فَدَخَلَتْ فِيهَا النَّارَ لَا هِيَ أَطْعَمَتْهَا وَلَا سَقَتْهَا إِذْ حَبَسَتْهَا وَلَا هِيَ تَرَكَتْهَا تَأْكُلُ مِنْ خَشَاشِ الْأَرْضِ).

**"ఒక స్త్రీ పిల్లి కారణంగా శిక్షించబడింది. ఆమె దానిని బంధించింది చివరికి అది చనిపోయింది. అందుకు ఆమె నరకంలో చేరింది. ఆమె ఆ పిల్లికి అన్నం పెట్టలేదు. నీరు త్రాగించలేదు. కట్టి ఉంచింది. కనీసం ఆమె దానిని వదిలివేసినా అదే స్వయంగా నేల మీద తిరిగే క్రిమికీటకాలు తినిబ్రతికేది".** (బుఖారి 3482, ముస్లిం 2242).

ప్రియ సోదరా! నిద్ర లేకుండా చేసిన నొప్పి, రాత్రంత మేల్కొనే ఉండినట్లు చేసిన అవస్థ గల ఓ రోగిని పరామర్శించడం ద్వారా నీపై ఎలా కారుణ్యం కురుస్తుందో ఎప్పుడైనా నీవు అనుభవించావా? ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

(مَا مِنْ مُسْلِمٍ يَعُودُ مُسْلِمًا غُدْوَةً إِلَّا صَلَّى عَلَيْهِ سَبْعُونَ أَلْفَ مَلَكٍ حَتَّى يُمْسِيَ وَإِنْ عَادَهُ عَشِيَّةً إِلَّا صَلَّى عَلَيْهِ سَبْعُونَ أَلْفَ مَلَكٍ حَتَّى يُصْبِحَ وَكَانَ لَهُ خَرِيفٌ فِي الْجَنَّةِ)

**"ఒక ముస్లిం తోటి ముస్లింను ఉదయం పూట పరామర్శిస్తే, డెబ్బైవేల దైవదూతలు సాయంత్రం వరకూ అతని శ్రేయస్సు కోసం ప్రార్థిస్తూ ఉంటారు. అదే సాయంత్రంవేళ పరామర్శిస్తే డెబ్బై**

**వేల దేవదూతలు ఉదయం వరకూ అతని శ్రేయస్సు కోసం ప్రార్థిస్తూ ఉంటారు. ఇంకా అతని కోసం స్వర్గఫలాలు ఏరి ఉంచబడుతాయి".** (తిర్మిజి 969, అబూ దావూద్ 3098).

ప్రియసోదరా! తండ్రి ప్రేమను కోల్పోయిన అనాథ రక్షణకై చెయ్యి చాచు. అతడు ఎడబాటు బాధను చవిచూశాడు. నీవు చేసే ఈ పుణ్యంలో ప్రవక్త ﷺ చెప్పిన ప్రకారం నీకో వాట లభించుగాక:

(وَأَنَا وَكَافِلُ الْيَتِيمِ فِي الْجَنَّةِ هَكَذَا وَأَشَارَ بِالسَّبَّابَةِ وَالْوُسْطَى وَفَرَّجَ بَيْنَهُمَا شَيْئًا).

**"నేను మరియు అనాథ సంరక్షకుడు స్వర్గంలో ఇలా ఉంటాము అని ప్రవక్త ﷺ తమ చూపుడు వ్రేలు మరియు మధ్య వ్రేలును కలపకుండా కొంత సంధు ఉంచి చూపించారు".** (బుఖారి 5304).

విధవల పట్ల దయార్థ హృదయునివిగా ఉండు. చావు ఆమెను తన ప్రియభర్తతో దూరము చేసింది, ఈ దూరం ఆమె గుండెను చీల్చివేసింది. ప్రజల ముందు అవసరాలు ఉంచడం వీపు మీద మోయలేని భారం వేసుకున్నట్లయింది. ప్రవక్త ﷺ ఇలా చెప్పారు:

(السَّاعِي عَلَى الْأَرْمَلَةِ وَالْمِسْكِينِ كَالْمُجَاهِدِ فِي سَبِيلِ اللهِ أَوْ الْقَائِمِ اللَّيْلَ الصَّائِمِ النَّهَارَ).

**"విధవలు మరియు నిరుపేదల బాగుకోసం కృషిచేసేవాడు అల్లాహ్ మార్గంలో పోరాడే యోధుడితో సమానం. లేదా రాత్రంతా నమాజు, పొద్దంతా ఉపవాసం ఉన్నవారితో సమానం".** (బుఖారి 5353, ముస్లిం 2982).

బలహీనుడి పట్ల నీ కారుణ్య ప్రక్కలను చాచు. బాధలు అతడిని బలహీనతకు గురిచేశాయి. ఈ బలహీనతే అతడ్ని ఒంటరిగా చేసింది. అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది:

﴿ فَأَمَّا الْيَتِيمَ فَلَا تَقْهَرْ ، وَأَمَّا السَّائِلَ فَلَا تَنْهَرْ ﴾. [الضحى ٩، ١٠].

﴿కావున నీవు అనాథుల పట్ల కఠినంగా ప్రవర్తించకు. యాచకుణ్ణి కసురుకోకు﴾. (జుహా 93: 9,10).

నీ భార్య, సంతానం మరియు ఇతర బంధువుల పట్ల కారుణ్య ఛాయల్ని వేసి ఉంచు. వారు ధన, జ్ఞానపరంగా ఎంత ఉన్నత స్థితికి ఎదిగినా నీ అవసరం, వాత్సల్యం ఛాయ లేనిది ఉండలేరు. పుణ్య విత్తనం నాటువాడా గుర్తుంచుకో దాని కోత శుభపరం అయినది. ఫలాలు రుచికరమైనవి. ఆయిషా ؓ తెలిపిన ఓ సంఘటన ఎలా ఉందో గమనించు:

(جَاءَتْنِي مِسْكِينَةٌ تَحْمِلُ ابْنَتَيْنِ لَهَا فَأَطْعَمْتُهَا ثَلَاثَ تَمَرَاتٍ فَأَعْطَتْ كُلَّ وَاحِدَةٍ مِنْهُمَا تَمْرَةً وَرَفَعَتْ إِلَى فِيهَا تَمْرَةً لِتَأْكُلَهَا فَاسْتَطْعَمَتْهَا ابْنَتَاهَا فَشَقَّتْ التَّمْرَةَ الَّتِي كَانَتْ تُرِيدُ أَنْ تَأْكُلَهَا بَيْنَهُمَا فَأَعْجَبَنِي شَأْنُهَا فَذَكَرْتُ الَّذِي صَنَعَتْ لِرَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ إِنَّ اللهَ قَدْ أَوْجَبَ لَهَا بِهَا الْجَنَّةَ أَوْ أَعْتَقَهَا بِهَا مِنَ النَّارِ)

ఓ నిరుపేద స్త్రీ తన ఇద్దరు బిడ్డలను ఎత్తుకొని నా వద్దకు వచ్చింది. నేనామెకు మూడు ఖర్జూర పండ్లు ఇచ్చాను. ఇద్దరు కూతుళ్ళకు ఒక్కో ఖర్జూరపండు ఇచ్చి మిగిలిన ఒకటి తన నోట్లో వేసుకో-

బోయింది. అంతలోనే అది కూడా ఇచ్చేయమని వారు కోరారు. వెంటనే ఆమె తాను తిందామనుకున్న ఆ ఖర్జూరాన్ని రెండు ముక్కలు చేసి తలోముక్క ఇద్దరు కూతుళ్ళకిచ్చింది. అది చూసి నాకు చాలా సంతోషం కలిగింది. నేనీ విషయాన్ని ప్రవక్తకు తెలియజేశాను. దానికి ఆయన ﷺ ఇలా సమాధానం చెప్పారు: **"అల్లాహ్ ఆమె చేసిన పనిని మెచ్చుకొని ఆమె కోసం స్వర్గం తప్పనిసరి చేశాడు. లేదా ఆమెకు నరకాగ్ని నుండి విముక్తి నొసంగాడు".** (ముస్లిం 2630).

బంధుత్వాల్ని కలుపుకోవడం నీపై విధిగా ఉంది. ఎందుకనగా "రహిమ్" (బంధుత్వం) అన్న అరబీ పదం "రహ్మత్" (కారుణ్యం) అన్న పదం నుండే వచ్చింది. బంధుత్వాన్ని కలుపుకుంటే, పెంచుకుంటే దాని సాఫల్య మాధుర్యం పరలోకం కంటే ముందు ఇహ లోకంలోనే నీవు చవిచూస్తావు. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

(مَنْ سَرَّهُ أَنْ يُبْسَطَ عَلَيهِ رِزْقُهُ أَوْ يُنْسَأَ فِي أَثَرِهِ فَلْيَصِلْ رَحِمَهُ)

**"తన ఉపాధిలో సమృద్ధి, ఆయుష్షులో పెరుగుదల ఎవరికి ఇష్టమో వారు తన బంధువులతో సత్సంబంధాలు పెట్టుకోవాలి".** (ముస్లిం 2557, బుఖారి 2067).

అల్లాహ్ నీకు తన ప్రత్యేక దయ నొసంగి ఉంటే, గుర్తుంచుకో! నీ వద్ద పనిచేయుటకు వచ్చిన వ్యక్తి తన పరిస్థితి బాగులేక, ఆర్థిక దుస్థితి తన సంతానాన్ని శక్తిహీనంగా చేసినందుకు వచ్చాడు. అతనితో నీవు కఠినంగా ప్రవర్తించకు. అతనితో జరిగే లోపాల్ని మన్నించేసెయ్యి. అనస్ రజియల్లాహు అన్హు ప్రకారం:

(خَدَمْتُ النَّبِيَّ ﷺ عَشْرَ سِنِينَ فَمَا قَالَ لِي أُفٍّ وَلَا لِمَ صَنَعْتَ وَلَا أَلَّا صَنَعْتَ).

"నేను పది సంవత్సరాలు ప్రవక్త ﷺ సేవలో ఉన్నాను. ఒక్కసారి ఊఁ అనలేదు. ఎందుకు చేశావు, ఎందుకు చేయలేదు అనీ అనలేదు". (బుఖారి 6038).

ఆయిషా رضي الله عنها ఉల్లేఖనం ప్రకారం: ప్రవక్త ﷺ ఎన్నడూ తమ సేవకుణ్ణిగానీ, భార్యనుగానీ కొట్టలేదు. కొట్టడానికి తమ చెయ్యి లేపినది కేవలం అల్లాహ్ మార్గంలో యుద్ధం చేసినప్పుడే. (అహ్మద్. ఇది సహీ హదీసు).

ఇబ్ను ఉమర్ رضي الله عنه ఉల్లేఖనం ప్రకారం: ఒక వ్యక్తి ప్రవక్త ﷺ వద్దకు వచ్చి 'ప్రవక్తా! నా సేవకుడు చెడుగా ప్రవర్తిస్తాడు, అన్యాయం చేస్తాడు. అలాంటప్పుడు నేనతడ్ని కొట్టవచ్చా?' అని అడిగాడు. అందుకు ప్రవక్త సమాధానమిస్తూ "**నీవు అతడ్ని ప్రతి రోజు డెబ్బై సార్లు మన్నిస్తూ ఉండు**" అని చెప్పారు. (అహ్మద్, తిర్మిజి. ఇది సహీ హదీసు).

అహా! ఎంత విచిత్రం!! మనం మనలో ఉన్న బలహీనుల హక్కులను నెరవేర్చడంలో వెనకబడి ఉన్నాము, అయినా అల్లాహ్ తో వర్షం కొరకు దుఆ చేస్తున్నాము. ప్రవక్త ﷺ ఈ ప్రవచనాన్ని మరచిపోయామా?

(هَلْ تُنْصَرُونَ وَتُرْزَقُونَ إِلَّا بِضُعَفَائِكُمْ)

"**ఈ బలహీనుల చలువతోనే మీకు (అల్లాహ్) సహాయం లభిస్తుంది మరియు ఉపాధి దొరుకుతుంద**"ని గ్రహించండి. (బుఖారి 2896).

బలహీనుల సహాయం చేయుట ప్రవక్త సంప్రదాయం. దీని అనుసరణలో పుణ్యం ఉంది. ఎల్లవేళల్లో దాన్ని పాటించుట మంచి గౌరవ మర్యాద గల విషయం.

كَانَ رَسُولُ اللهِ ﷺ يَتَخَلَّفُ فِي الْمَسِيرِ فَيُزْجِي الضَّعِيفَ وَيُرْدِفُ وَيَدْعُو لَهُمْ.

"ప్రవక్త ﷺ ప్రయాణంలో నడచినప్పుడు అందరికన్నా వెనుక ఉండి **బలహీనులకు ఊతమిచ్చి నడిపించేవారు. లేదా వారిని వాహనం మీద తన వెనుక కూర్చోబెట్టుకునేవారు. వారికోసం (అల్లాహ్‌ను) ప్రార్థించేవారు".** (అబూ దావూద్ 2639. దీని సనద్ హసన్).

ఈ అనుచర సంఘంలో బీదవాళ్ళ, అగత్యపరుల (సహాయానికి) ఎందరో వీరులున్నారు; వారిలోని బలహీనుల పట్ల సానుభూతి చూపేవారు. వస్త్రాల్లేనివారికి వస్త్రాలు ధరించేవారు. వారిలోని అనాథలను పోషించేవారు. వారిలోని వితంతువుల పట్ల మేలు చేసేవారు.

ఈ సంఘటన ప్రజల్లో ప్రభలియుంది. అయినా నేను కూడా దాన్ని ప్రస్తావించడంలో తృప్తి, ఇతరులకు గుణపాఠం అని ఆశిస్తున్నాను. ఒక వ్యక్తి కలలో ప్రవక్త ﷺ తన వద్దకు వచ్చి "నీవు ఫలాన చోట ఫలాన బిన్ ఫలాన వద్దకు వెళ్ళి స్వర్గం శుభవార్త ఇవ్వు" అని చెప్పినట్లు విన్నాడు. ఇతను మేల్కొని, ప్రవక్త కలలో చెప్పిన వ్యక్తి పేరు ఆలోచించగలిగాడు. ఆ పేరు గల ఏ వ్యక్తి అతనికి గుర్తురాలేదు. అప్పుడు అతను స్వప్నభావం చెప్పే వ్యక్తి వద్దకు వెళ్ళాడు. ఎవరి గురించి నీవు స్వప్న చూశావు అతనికి ఈ శుభవార్త వినిపించు అని అతడు చెప్పాడు. అడుగుతూ, తెలుసుకుంటూ చివరికి అతనుండే గ్రామం తెలుసుకున్నాడు. ఆ

గ్రామానికి వెళ్ళాడు. ఆ వ్యక్తి గురించి అడిగాడు. ఎవరో అతని వద్దకు తీసుకెళ్ళారు. అతడ్ని కలిశాక 'నా వద్ద నీకో శుభవార్త ఉంది. అయితే నీవు చేసే సత్కార్యాలేమిటో చెప్పనంత వరకు నేను కూడా శుభవార్త వినిపించను అని చెప్పేశాడు. ఇతర ముస్లింలు చేసే సత్కార్యాలే చేస్తున్నాను అని అతడన్నాడు. అయితే నేను చెప్పను అని అతను చేసే సత్కార్యమేమిటో చెప్పే తీరాలని మొండిపట్టు పట్టాడు. అప్పుడు అతడు ఇలా చెప్పాడు: "విను: నేను ఓ చిన్న పాటి పని చేసుకొని నా భార్యసంతానానికి ఖర్చు పెడుతూ ఉంటాను. ఎప్పుడైతే నా పక్కింటి మనిషి చనిపోయాడో, అతనింట్లో భార్య, పిల్లలున్నారో అప్పటి నుండి నా నెలసరి జీతంలో రెండు వంతులు చేసి ఒక వంతు నా ఇంట్లో మరో వంతు నా పొరుగువారింట్లో ఖర్చు పెడుతున్నాను. అప్పుడు ఇతను చెప్పాడు: ఇదే సత్కార్యం నిన్ను ఇంతటి గొప్ప స్థానానికి చేర్చింది. తెలుసుకో! నేను ప్రవక్త ﷺని కలలో చూశాను. ఆయన నీకు స్వర్గం శుభవార్త ఇచ్చాడు అని చెప్పాడు

❊ ❊ ❊

# పంచమి వనం

## తల్లిదండ్రుల విధేయత

సత్కార్యాల్లో ఓ కార్యం దానికి సరిసమానం మరో కార్యం లేదు. దాని గురించి నేను ఏ కోణం నుండి ఆరంభించి ఏ కోణంలో అంతం చేయాలో నాకే దోయడం లేదు. అదో సత్కార్యం, అల్లాహ్

తన ఏకత్వం తర్వాత దాని ఆదేశమే ఇచ్చాడు. ప్రవక్త ﷺ కూడా దాని గురించి చాలా ప్రోత్సహించారు. పండితులు, ఉపన్యాసకులు, వక్తలు దాని గురించి చాలా చెప్పారు. అల్లాహ్ ఆదేశం తర్వాత ఇక నేనేమి చెప్పగలను:

﴿وَقَضَى رَبُّكَ أَلَّا تَعْبُدُوا إِلَّا إِيَّاهُ وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا إِمَّا يَبْلُغَنَّ عِنْدَكَ الكِبَرَ أَحَدُهُمَا أَوْ كِلَاهُمَا فَلَا تَقُلْ لَهُمَا أُفٍّ وَلَا تَنْهَرْهُمَا وَقُلْ لَهُمَا قَوْلًا كَرِيمًا ، وَاخْفِضْ لَهُمَا جَنَاحَ الذُّلِّ مِنَ الرَّحْمَةِ وَقُلْ رَبِّ ارْحَمْهُمَا كَمَا رَبَّيَانِي صَغِيرًا ، رَبُّكُمْ أَعْلَمُ بِمَا فِي نُفُوسِكُمْ إِنْ تَكُونُوا صَالِحِينَ فَإِنَّهُ كَانَ لِلْأَوَّابِينَ غَفُورًا﴾. [الإسراء٢٣-٢٥].

﴿నీ ప్రభువు ఇలా నిర్ణయం చేశాడు: మీరు కేవలం ఆయనను తప్ప మరెవ్వరినీ ఆరాధించకండి. తల్లిదండ్రులతో మంచితనంతో వ్యవహరించండి. ఒకవేళ మీ వద్ద వారిలో ఒకరుగాని ఇద్దరుగాని ముసలివారై ఉంటే, వారిముందు విసుగ్గా "ఛీ" అని కూడా అనకండి. వారిని కసురుకుంటూ సమాధానం ఇవ్వకండి. వారితో మర్యాదగా మాట్లాడండి. మృదుత్వమూ, దయాభావమూ కలిగి వారిముందు వినమ్రులై ఉండండి. ఇలా ప్రార్థిస్తూ ఉండండి. ప్రభూ! వారిపై కరుణ జూపు, బాల్యంలో వారు నన్ను కారుణ్యంతో, వాత్స-ల్యంతో పోషించినట్లు. మీ హృదయాలలో ఉన్నది ఏమిటో మీ ప్రభువుకు బాగా తెలుసు. మీరు గనక మంచివారుగా నడుచుకుంటే తమ తప్పులను గ్రహించి దాస్యవైఖరి వైపునకు మరలివచ్చే వారందరినీ ఆయన మన్నిస్తాడు.﴾ (బనీ ఇస్రాఈల్ 17: 23-25).

ప్రవక్త చెప్పిన తర్వాత నేను చెప్పడానికి ఏమి మిగిలి ఉంటుంది:

(رَغِمَ أَنْفُهُ ثُمَّ رَغِمَ أَنْفُهُ ثُمَّ رَغِمَ أَنْفُهُ) قِيلَ: مَنْ يَا رَسُولَ الله؟ قَالَ: (مَنْ أَدْرَكَ وَالِدَيْهِ عِنْدَ الْكِبَرِ أَحَدَهُمَا أَوْ كِلَيْهِمَا ثُمَّ لَمْ يَدْخُلْ الْجَنَّةَ).

**"వాడి ముక్కుకి మన్ను తగల! వాడి ముక్కుకి మన్ను తగల! వాడి ముక్కుకి మన్ను తగల!"** అని మూడుసార్లు ప్రవక్త ﷺ శపించారు. ప్రవక్తా! వాడెవడు? అని మేమడగ్గా, "ఎవడైతే **తన తల్లిదండ్రుల్లో ఇద్దరినీ లేదా ఒక్కరిని వారి వృద్ధాప్యంలో పొంది కూడా స్వర్గంలో ప్రవేశించలేక పోయాడో"** అని ప్రవక్త ﷺ సమాధానమిచ్చారు. (ముస్లిం 2551).

మన ఆపద ఏమిటంటే? తల్లిదండ్రుల సేవ వృక్షం తొందరగా ఫలిస్తుందన్నది, దాని ఫలాలు అతి చేరువుగా ఉంటాయన్నది మరచిపోతాము. మనిషి ఆ ఫలాన్ని ఇహంలోనే తన కళ్ళారా చూడగలుగుతాడు. అంతకంటే గొప్పగా తన కొరకు పరంలో సమకూర్చబడుతుంది. అయితే ప్రాపంచిక ఉపద్రవాలు మన ఈ నమ్మకాన్ని ఎందుకు వమ్ము చేస్తున్నాయి? చివరికి మన తల్లిదండ్రుల సేవ చేయకుండా చేసేస్తున్నాయి? ఉపకారం చేయలేని, లేదా ఉపకారం చేసిన వారికి ప్రత్యుపకారం చేయలేని జీవితం అతి చెడ్డ జీవితం. తల్లిదండ్రులతో సత్ప్రవర్తన వారి పట్ల ఉపకారం కంటే విలువ గలది, సమానమైనది మరేదైనా ఉంటుందా?

అల్లాహ్ దయ తర్వాత తల్లిదండ్రుల సేవయే జీవితంలో సాఫల్య రహస్యం. అనేక ఆపదల నుండి రక్షణ. దానితో మనస్సులు తృప్తి చెందుతాయి. హృదయాలు వికసిస్తాయి. వారి సేవలో ఉండేవాడు

అదృష్టాన్ని, తన ధన, ప్రాణ, సంతానంలో శుభాన్ని తన కళ్లారా చూస్తాడు.

చెవి మొగ్గి, హృదయాంతరంతో ఈ హదీసు విని మరచిపోకుండా ఉండు, అందులో ఉన్న సత్కార్యాల పట్ల మరియు వాటి ఫలం ఎలా ఉంటుందో గమనించు:

(بَيْنَمَا ثَلاثَةُ نَفَرٍ يَتَمَشَّوْنَ أَخَذَهُمُ الْمَطَرُ فَأَوَوْا إِلَى غَارٍ فِي جَبَلٍ فَانْحَطَّتْ عَلَى فَمِ غَارِهِمْ صَخْرَةٌ مِنَ الْجَبَلِ فَانْطَبَقَتْ عَلَيْهِمْ فَقَالَ بَعْضُهُمْ لِبَعْضٍ انْظُرُوا أَعْمَالًا عَمِلْتُمُوهَا صَالِحَةً لله فَادْعُوا اللهَ تَعَالَى بِهَا لَعَلَّ اللهَ يَفْرُجُهَا عَنْكُمْ فَقَالَ أَحَدُهُمْ اللَّهُمَّ إِنَّهُ كَانَ لِي وَالِدَانِ شَيْخَانِ كَبِيرَانِ وَامْرَأَتِي وَلِي صِبْيَةٌ صِغَارٌ أَرْعَى عَلَيْهِمْ فَإِذَا أَرَحْتُ عَلَيْهِمْ حَلَبْتُ فَبَدَأْتُ بِوَالِدَيَّ فَسَقَيْتُهُمَا قَبْلَ بَنِيَّ وَأَنَّهُ نَأَى بِي ذَاتَ يَوْمٍ الشَّجَرُ فَلَمْ آتِ حَتَّى أَمْسَيْتُ فَوَجَدْتُهُمَا قَدْ نَامَا فَحَلَبْتُ كَمَا كُنْتُ أَحْلُبُ فَجِئْتُ بِالْحِلَابِ فَقُمْتُ عِنْدَ رُءُوسِهِمَا أَكْرَهُ أَنْ أُوقِظَهُمَا مِنْ نَوْمِهِمَا وَأَكْرَهُ أَنْ أَسْقِيَ الصِّبْيَةَ قَبْلَهُمَا وَالصِّبْيَةُ يَتَضَاغَوْنَ عِنْدَ قَدَمَيَّ فَلَمْ يَزَلْ ذَلِكَ دَأْبِي وَدَأْبُهُمْ حَتَّى طَلَعَ الْفَجْرُ فَإِنْ كُنْتَ تَعْلَمُ أَنِّي فَعَلْتُ ذَلِكَ ابْتِغَاءَ وَجْهِكَ فَافْرُجْ لَنَا مِنْهَا فُرْجَةً نَرَى مِنْهَا السَّمَاءَ فَفَرَجَ اللهُ مِنْهَا فُرْجَةً فَرَأَوْا مِنْهَا السَّمَاءَ).

"ముగ్గురు వ్యక్తులు నడచి వెళ్తుండగా దారిలో వర్షం కురిసింది. అందుకు వారు ఒక కొండ గుహలోకి వెళ్ళారు. అంతలోనే ఒక బండరాయి గుహ ముఖద్వారం మీద వచ్చిపడింది. వారు బైటికి

వెళ్ళకుండా దారి మూతపడింది. అప్పుడు వారు పరస్పరం ఇలా అనుకున్నారు: 'అల్లాహ్ కొరకే ప్రత్యేకంగా చేసుకున్న సత్కర్మల లో ఒకదాని ఆధారంగా అల్లాహ్ తో దుఆ చేయండి. బహుశా అల్లాహ్ మన కొరకు సంది ఏర్పరుస్తాడు. అప్పుడు వారిలో ఒకడు ఇలా అన్నాడు: ఓ అల్లాహ్। నాకు తల్లిదండ్రి, భార్య పిల్లలు ఉండే వారు. నేను మేకలు కాస్తూ వారిని పోషించేవాడిని. సాయంకాలం వేళ ఇంటికి తిరిగొచ్చిన తర్వాత నేను పాలు పితికి మొట్టమొదట నా తల్లిదండ్రులకు ఇచ్చేవాడిని. పిలవాళ్ళకంటే ముందు వారికి త్రాగించేవాడిని. ఒక రోజు నేను (పశువులకు) చెట్లమేత కోసం చాలా దూరం వెళ్ళిపోయాను. ఇంటికి చేరుకునే సరికి రాత్రయింది. అప్పటికే వారు నిద్రపోయారు. ప్రతి రోజు పాలు పితికే విధంగా పితికి పాల పాత్ర తీసుకొని వారి వద్దకు వచ్చి వారి తలాపున నిలబడ్డాను. వారిని నిద్ర నుండి మేల్కొలపటం భావ్యం కాదనుకున్నాను. వారికంటే ముందు పిల్లలకు త్రాగించడం కూడా నాకు ఇష్టం అనిపించ లేదు. పిల్లలు నా కాళ్ళ దగ్గర ఆకలితో తల్లడిల్లిపోతూ ఏడ్వసాగారు. (అయినా నేను నా తల్లిదండ్రులకు నిద్రా భంగం కలిగించలేదు). వారు పడుకునే ఉన్నారు. నేను కూడా తెల్లవారే దాకా అలాగే వారి ముందు నిల్చున్నాను. అల్లాహ్। నేనీ పని కేవలం నీ ప్రసన్నత కోసం చేశాను. అది నీకూ తెలుసు. అందుచేత మా గుహలో నుంచి మేము ఆకాశాన్ని చూడ గలిగే అంత సందు చెయ్యి. అప్పుడే అల్లాహ్ ఓ సందు చేశాడు. అందులో నుండి వారు ఆకాశాన్ని చూడగలిగారు". (ముస్లిం 2743, బుఖారి 2215). ఈ విధంగా మిగితా ఇద్దరు వారు చేసుకున్న సత్కర్మల ఆధారంగా దుఆ చేశారు. అల్లాహ్ సాన్నిధ్యం పొందగోరారు. చివరికి

అల్లాహ్ వారిని ఆ ఆపద నుండి వెలికి తీశాడు. వారందరూ గుహ నుండి బైటికి వచ్చేశారు.

ఓ రకంగా మృత్యువువాత పడి జీవం పొందారు. నామరూపాల్లే- కుండా నాశనమయ్యేవారు మోక్షం పొందారు. నిశ్చయంగా ఇదీ పుణ్యఫలం. సత్కార్య సాఫల్యం.

**ఇదీ పుణ్యఫలం. సత్కార్య సాఫల్యం:** తల్లిదండ్రుల పట్ల విధేయతగలవాడా! నీ సత్కార్యఫలం నీవు నీ సంతానంలో చూస్తావు. వారు సుగుణవంతులై, నిన్ను ప్రేమించేవారై, వారి తల్లి పట్ల ప్రేమ వాత్సల్యంతో మెలుగుతారు. నీవు చేసుకున్న పుణ్యానికి ఫలితం నీకు ఇహంలోనూ ఉంది. పరంలోనూ ఉంది.

ఇక తల్లిదండ్రుల పట్ల అవిధేయతకు పాల్పడేవాడు -అల్లాహ్ కొరకు చెప్పండి- ఏమి సంపాదిస్తాడు? కేవలం దుర్భరమైన జీవితం, బిగుసుకుపోతున్న హృదయం, ఉపాధి విషయంలో అపశకునాలు, తన సంతానం నుండి ధూత్కారం. తల్లిదండ్రుల పట్ల కఠిన హృదయులుగా ఉండేవారు గనక అల్లాహ్ వైపునకు మరలకుంటే వారికి శాపమే పడుతుంది. తల్లిదండ్రులపై చేతులు లేపేవారు గనక అల్లాహ్ తో స్వచ్ఛమైన తౌబా చేయకుంటే వినాశనానికి గురవుతారు. కర్కశనోరు గలవారు గనక అల్లాహ్ తో క్షమాభిక్ష కోరుకోకుంటే నాశనమయిపోతారు.

అతడ్ని వాని తల్లి ఎంతో బలహీనతకు గురి అయి పెంచి పోషించింది. తన రక్తం (పాలుగా) అతనికి త్రాగించింది. తన మాంసం, ఎముకలను (కరిగించి) అతనికి ఆహారమిచ్చింది. అతడు బలపడుతూ ఉంటే తాను బలహీనపడుతుండేది. అతడు హాయిగా

నిద్రిస్తుంటే తాను మేల్కొని ఉండేది. అతనికి చిన్న ఆపద ఎదురైనా ఆమె కళ్ళకు చీకటి క్రమ్ముకున్నట్లయ్యేది. అతను చిరునవ్వితే ఆమె ముందు జీవితమంతా చిరునవ్వులనిపించేది. అతని సుఖం కోసం తాను రుచికరమైన వాటిని వదిలేసేది. రుచికరమైన ఆహారాలు, ఆనందకరమైన త్రాగుపదార్థాలు అతనికి ఇవ్వడానికి ప్రాధాన్యత ఇచ్చేదామె. అతడు చిన్నోడు గనక జోకొడుతూ ఉండేది కాని అతనిలో ఆమె పెద్ద ఆశలు చూసేది. శరీరం బలపడ్డాక, యుక్తవయస్సుకు చేరాక, నాలుక చకాచకా మాట్లడ్డం మొదలెట్టాక అతను కోరిన స్త్రీతో పెళ్ళి చేయించింది. అతని సంతోషంతో తాను సంతోషపడింది. అతనికంటే ఎక్కువ ఆనందపడింది. కాని...

ప్రియ సోదరా! టెలిఫోన్ మోగుతూ నా చెవులు గిల్లుమన్నాయి... ఇదేమిటి? బొంగురుపోయిన, ఏడుపుతో కూడిన ఓ శబ్దం వింటున్నాను... అస్థమ రోగి గురక లాంటి శబ్దం... హృదయవిదారకమయిన ఏడుపు స్వరం... అది ఒక ముసలి తల్లి గొంతు. ఆమె తన కొడుకు అవిధేయత యొక్క వ్యధాభరితమైన సంఘటన నాకు ఇలా వినిపించసాగింది: అతని తండ్రి గుండె ఆగిపోయి చనిపోయాడు. సుమారు పది సంవత్సరాల ఒక అబ్బాయి (అతని తమ్ముడు) నా వెంట ఉన్నాడు. నేను ఎన్నో దీర్ఘ కాలపు రోగాలకు గురయి ఉన్నాను. అతడు తన భార్యతో మీదంతస్తులో ఉన్నాడు. అతడు ఎప్పుడు క్రిందికి దిగి, నా దగ్గరి నుండి దాటినా నన్ను కించపరుస్తూ, అవమానపరుస్తూ, దూషించుకుంటూ వెళ్తాడు. అతని అనాథ తమ్ముడు ఎప్పుడైనా అతని కొడుకుతో కొట్లాడితే మరీ చెప్పరాని విధంగా అతని తమ్ముడ్ని కొడుతాడు. అసలే నేను ఒక రోగిని, పైగా వృద్ధురాలిని నేనెలా ఎదుర్కోగలుగుతాను.

అంతే కాదు; తన రెండు చేతులతో తన తమ్ముడ్ని పట్టుకుంటాడు. అతని కొడుకు కాళ్ళు, చేతులతో మనస్సు తీరా అలసిపోయేంత వరకు కొడుతాడు. ఇలా తన తమ్ముని పట్ల సౌభ్రాత్రం, జాలి, దయ చూపే బదులు దౌర్భాగ్య, నిర్బంధ, దుర్భర స్థితి రుచి చూపిస్తూ వదలుతున్నాడు. అంతే కాదు ఒక్కసారి నన్ను చూడవద్దని తన ముఖం కప్పుకుంటూ వెళ్తాడు. కఠోరంగా 'నీవు నా తల్లే కావు' అని అంటాడు. ఈ మాట వెనకే ఎలాంటి పదాలు వెళ్తాయంటే... ఎవరి మనస్సులోనైనా కనీస కారుణ్యం, కటాక్షం ఉన్నా అనలేడు. ఇంకా వాడు ఇలా చేస్తాడు, అలా చేస్తాడు...

ఇలాంటి వ్యధాభరితమైన మాటలు మన సురక్షిత సమాజం లో వింటానని నేనెప్పుడూ అనుకోలేదు. కాని చాలా అరుదు, మరియు దౌర్భాగ్యం అంతే... బహుశా అతడు తన అలక్ష్యం నుండి మేల్కొంటాడు అని ఆమెకు నచ్చజెప్పగలిగాను. వెంటనే అంది: వద్దు, వద్దు, మీరు మాట్లాడకండి, నన్ను అతడి తమ్ముణ్ని మరింత బాధ పెడతాడేమోనని భయం అనిపిస్తుంది. అతని ముందు, అతని బలం, శక్తి ముందు నాదేం నడుస్తుంది. అప్పుడు నేను చెప్పాను: అయితే అతని గురించి కోర్టులో కేసు పెడతాను. ఇది విన్న వెంటనే గొంతెత్తుకుంటూ ఇలా అనసాగింది: 'కేసా!! నా కంటి చలువను గురించి నేను ఫిర్యాదు చేయాలా? నా చేతులతో పెంచినవాని మీద కేసు పెట్టాలా? నేను అతనికి పాలు పట్టలేదా? అతడు నా ప్రియకుమారుడు, అతడు నా జీవితపు చివరి ఆశ, అతనికి ఏదైనా అవమానం జరుగుతే నాకిష్టమేనా? నేను అతని సమస్య కరుణామయుడు, కృపాసాగరుని ముందు పెడతాను.

ఆయనే అతనికి సన్మార్గం చూపుతాడు. అతని పరిస్థితి బాగుజేస్తాడు.

అప్పుడు నాకర్థమయింది; ఇదో గాయపడిన దీర్ఘ నిశ్వాసము. (ఎవరికైనా చెప్పకొని) ఊపిరాడుటకు, భారం దించుకొనుటకు ఓ ప్రయత్నం ఆమె చేసింది.

లాఇలాహ ఇల్లల్లాహ్!! తల్లి గుండె ఎంతైనా ప్రేమ, కరుణతో నిండి ఉన్న గుండె. జాలి హృదయం.

ప్రియులారా! ఆ తర్వాత తెలిసింది; అతడు చాలా దుస్థితికి గురయ్యాడు, అతని నరాలు బిగుసుకుపోయేవి అని. అవును ఇందులో ఏలాంటి ఆశ్చర్యం లేదు. అతడు ఆనందకరమైన సత్కార్య తోట (తల్లిదండ్రుల విధేయత) దారి నుండి తప్పిపోయాడు. దానికి బదులుగా దౌర్భాగ్య యడారి అవిధేయత మైదానాన్ని కోరి ఈ పరిస్థితి తెచ్చుకున్నాడు (అందులో కొట్టుమిట్టాడుతున్నాడు).

మనం ఇతరులతో గుణపాఠం నేర్చుకోవాలి. ఇతురలతో గుణ పాఠం నేర్చుకున్న వాడే భాగ్యవంతుడు.

* * *

# షష్ఠ వనం

## సంతాన సంరక్షన

ఈ తోట దారి చాలా పొడుగ్గా మరియు కష్టాలతో కూడి ఉంది. అయినా అందులో ఓ అలంకరణ, అందం ఉంది. దాని దూరం

అలసట, ఆయాసానికి గురి చేస్తుంది. కాని దాని పర్యవసానం చాలా మంచిది, ప్రశంసనీయమైనది. సంతానం పచ్చని చిన్న చిన్న మొక్కల లాంటి వారు, వాటికి నీవు సద్వర్తన అనే నీటితో సాగు చేసిఉంటే. అందమైన పూలు, వారికి నీవు మంచి శిక్షణ ఇచ్చి ఉంటే. మెరుస్తున్న ఇళ్ళు, విశ్వాస కాంతితో ప్రకాశించి ఉంటే. వారి శిక్షణ మార్గంలో ఓపిక వహించు, అప్పుడు నీవు నీ కళ్ళకు చలువగల, నీ మనస్సును సంతోషపెట్టే సమయం చూస్తావు. వారి ఒక్కసారి సాఫల్యం నీవు అనేక సార్లు భరించిన కష్టాల్ని మరిపిస్తుంది. వారి ఒక సంవత్సరపు విజయం నీవు సంవత్సరాల తరబడి చేసిన జాగారాలను మరిపిస్తుంది. వారి చిన్నతనంలో వారి గురించి నీవు కొంత శ్రమపడడం, వారు పెరిగిన తర్వాత మంచి అదృష్ట ఫలాన్నిస్తుంది. వారి దైనందిక స్కూల్ పాఠాలు (హోంవర్కులు), వారి శిక్షణ, వారి ఆరోగ్యం అన్నిట్లో నీవు శ్రద్ధ చూపు. నీవు నీ హృదయం, దేహంతో వారితో ఉండు. ఏదైనా కారణం వల్ల నీ అస్థిత్వంతో నీవు వారితో ఉండలేకపోతే కనీసం నీ మనస్సు, దుఆలతో. వారు నీ మెడలో న్యాసం అన్న విషయం తెలుసుకో. వారి పట్ల ఏలాంటి అశ్రద్ధ పాటించకు. ప్రవక్త ఆదేశాన్ని గమనించు:

(كُلُّكُمْ رَاعٍ وَكُلُّكُمْ مَسْؤُولٌ عَنْ رَعِيَّتِهِ)

"మీలో ప్రతి ఒక్కడు బాధ్యుడు, అతని బాధ్యతలో ఉన్నదాని గురించి అతనితో ప్రశ్నింపబడును". (బుఖారి).

కొన్ని సంవత్సరాల సంరక్షణ మరియు శ్రద్ధతో పుష్పవంతమైన, ఫలవంతమైన జీవితం లభిస్తుంది. కొన్నేళ్ళు నీవు సహనం వహించావంటే దాని ఫలితంగా వారు నీ ముందుకు వచ్చినప్పటికీ లోకమంత ఆనందంతో నిండిపోయినట్లు నీవు చూస్తావు. అప్పటికీ వారిలో ఒకడు ఇంజనీరింగ్ లో నైపుణ్యుడయి ఉంటాడు. లేదా గొప్ప డాక్టర్ అయి ఉంటాడు. లేదా ఏదైనా పనిలో మంచి నేర్పు గలవాడు (లేదా మ్యానుఫాక్చరర్ గా) అయి ఉంటాడు. లేదా ఆదర్శవంతమైన ఉపాధ్యాయుడవుతాడు. లేదా సౌభాగ్యవంతుడైన బోధకుడవుతాడు. వీటన్నిటితో పాటు వారు నీ పట్ల మేలు చేస్తూ ఉంటారు. మరీ నీవు వారి సంస్కారం మరియు ధర్మనిష్ఠతతో సంతోషపడుతూ ఉంటావు. ఇంతకంటే ఐహిక అలంకారం ఇంకేమి కావాలి. ఇది రహ్మాన్ దాసుల దుఆల ఫలితం:

﴿ وَالَّذِينَ يَقُولُونَ رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَاجِنَا وَذُرِّيَّاتِنَا قُرَّةَ أَعْيُنٍ وَاجْعَلْنَا لِلْمُتَّقِينَ إِمَامًا ﴾ [الفرقان:٧٤]

﴿వారు ఇలా ప్రార్థిస్తూ ఉంటారు: మా ప్రభూ! మాకు మా భార్యల ద్వారానూ మా సంతానం ద్వారానూ కన్నుల చల్లదనాన్ని ప్రసాదించు, మమ్మల్ని భయభక్తులు కలవారికి ఇమాములుగా చేయు﴾. (ఫుర్ఖాన్ 25: 74).

మంచి శిక్షణ తోట ద్వారా నీవు ఏరుకునే ఫలం ఇంతే కాదు; నీవు చనిపోయిన తర్వాత నీ సంతానం దుఆలు కూడా నీకు ప్రయోజనకరంగా ఉంటాయి. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

(إِذَا مَاتَ الإِنسانُ انقطَعَ عَمَلُهُ إلاّ مِن ثَلاثٍ: إلاّ مِن صَدَقةٍ جَارِيةٍ، أَو عِلمٍ يُنتَفَعُ بِهِ، أَو وَلَدٍ صَالِحٍ يَدعُو لَهُ)

"మనిషి చనిపోయినప్పుడు అతని ఆచరణలు అంతమవుతాయి. కాని మూడు రకాల ఆచరణలు ఇంకా కొనసాగుతూనే ఉంటాయి. (1) సదఖ జారియ (సుదీర్ఘ కాలం వరకు ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే సత్కార్యం) (2) ప్రయోజనకరమయిన విద్యాజ్ఞానం. (3) అతనికై ప్రార్థించే ఉత్తమ సంతానం. (ముస్లిం).

దాని ఫలం అల్లాహ్ దయతో స్వర్గంలో ఉన్నత స్థానం రూపంలో కూడా నీకు ప్రాప్తమవుతుంది. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

(إِنَّ اللهَ عَزَّ وَجَلَّ لَيَرْفَعُ الدَّرَجَةَ لِلْعَبْدِ الصَّالِحِ فِي الْجَنَّةِ فَيَقُولُ يَا رَبِّ أَنَّى لِي هَذِهِ فَيَقُولُ بِاسْتِغْفَارِ وَلَدِكَ لَكَ)

"అల్లాహ్ స్వర్గంలో పుణ్యపురుషునికి ఒక స్థానం పెంచుతాడు. అతడంటాడు: ప్రభూ! ఏ కారణంగా నాకిది ప్రాప్తమయింది? అప్పుడు అల్లాహ్ అంటాడు: నీ సంతానం నీ పాపాల క్షమాభిక్ష కోరుతున్నందు వల్ల". (అహ్మద్, దీని సనద్ హసన్).

శిక్షణ శిబిరం దాని ఛాయ ఎంత అందమైనది!! అందుకే మంచి కృషి చేస్తూ దానిపై నిలకడగా ఉండు. అప్పుడే నీవు అందమైన ఫలాలు పొందగలుగుతావు.

* * *

# సప్త వనం

## ముస్లింల కొరకు సిఫారసు చేయుట

ఈ వనం, దీని యొక్క ఆచరణలో మన నుండి చాలా అలసత్వం జరుగుతుంది. అల్లాహ్ ఆదేశం చదవండి:

﴿مَنْ يَشْفَعْ شَفَاعَةً حَسَنَةً يَكُنْ لَهُ نَصِيبٌ مِنْهَا﴾ [النساء:٨٥]

**﴾మంచి విషయం నిమిత్తం సిఫారసు చేసేవానికి అందులో భాగం లభిస్తుంది﴿**. (నిసా 4: 85).

ఇది అల్లాహ్ యొక్క వాగ్దానం; నీవు చేసే మంచి సిఫారసుకు బదులుగా ఓ వాట మేలు నీకు లభిస్తుంది. ఇంకా నీవు చేసిన సిఫారసు యొక్క పుణ్యం అదనంగా ఉంటుంది. తన సోదరుల పట్ల ప్రేమ కలిగి ఉన్నవ్యక్తికి ఇవి అల్లాహ్ వాగ్దానాలు. అతను ఈ ప్రేమకు ప్రతీకగా చురుకతనంతో తన శక్తానుసారం తన పరపతి, మాట ద్వారా వారి అవసరాలు పూర్తి చేస్తాడు. సహీ హదీసులో ప్రవక్త ﷺ ఇలా ప్రవచించినట్లు ఉంది:

(الْمُؤْمِنُ لِلْمُؤْمِنِ كَالْبُنْيَانِ يَشُدُّ بَعْضُهُ بَعْضًا ثُمَّ شَبَّكَ بَيْنَ أَصَابِعِهِ وَكَانَ النَّبِيُّ ﷺ جَالِسًا إِذْ جَاءَ رَجُلٌ يَسْأَلُ أَوْ طَالِبُ حَاجَةٍ أَقْبَلَ عَلَيْنَا بِوَجْهِهِ فَقَالَ اشْفَعُوا فَلْتُؤْجَرُوا وَلْيَقْضِ اللهُ عَلَى لِسَانِ نَبِيِّهِ مَا شَاءَ)

**"విశ్వాసులు పరస్పరం కట్టడంలా రూపొందాలి; అందులోని ఒక ఇటుక మరో ఇటుకతో కలసి బలపడినట్లు. మళ్ళీ ప్రవక్త ﷺ తమ**

**ఒక చేతి వ్రేళ్ళను మరో చేతి వ్రేళ్ళలో జొప్పించి కలిపి చూపిందారు. ఈ విషయం చెబుతున్నప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చుండి ఉన్నారు. అప్పుడే ఒక వ్యక్తి ఏదో ప్రశ్నిస్తూ లేదా ఏదో అవసరం గురించి అడుగుతూ వచ్చాడు. అది విన్న ప్రవక్త ﷺ వెంటనే మా వైపు తిరిగి "సిఫారసు చేయండి పుణ్యం పొందండి, అల్లాహ్ తలచుకుంటే తన ప్రవక్త నోట వెలవడిన మాటను పూర్తి చేస్తాడు"** అని అన్నారు. (బుఖారి 6028, ముస్లిం 2585, 2627).

ప్రియ సోదరా! నీ సిఫారసు అంగీకరింపబడకపోయిన, లేదా నీ కోరిక పూర్తి కాకపోయినా నీవు చేసిన సిఫారసుకు బదులుగా నీకు పుణ్యం లభించుట సరిపోదా?. ఇందులో నీకు ఆదర్శం ప్రియ ప్రవక్త ﷺ. ఆయన సిఫారసు చేశారు, అయినా అది అంగీకరింప బడలేదు. ఇబ్ను అబ్బాస్ ؓ ఉల్లేఖనం ప్రకారం: బరీర ؓ అను ఒక స్త్రీ యొక్క భర్త బానిసగా ఉండేవాడు. అతని పేరు: ముఘీస్. అతను తన భార్య బరీరా వెనక వెనకనే తిరుగుతూ ఉండేవాడు. ఆమె కూడా బానిసగా ఉండినది. అయితే ఆమెకు విముక్తి ఇవ్వ బడింది. కాని అతడికి విముక్తి లభించలేదు. అందుకు ఆమె అతని వివాహ బంధం నుండి విడిపోదామని నిర్ణయించింది. (కాని అతనికి బరీరా అంటే ఎనలేని ప్రేమ). అందుకు అతను చాలా ఏడుస్తూ ఉండేవాడు. అతని అశ్రువులు గడ్డం మీద పారుతూ ఉండేవి. అప్పుడు ప్రవక్త ﷺ అబ్బాస్ ؓతో ఇలా చెప్పారు:

(يَا عَبَّاسُ أَلَا تَعْجَبُ مِنْ حُبِّ مُغِيثٍ بَرِيرَةَ وَمِنْ بُغْضِ بَرِيرَةَ مُغِيثًا) فَقَالَ النَّبِيُّ ﷺ لَوْ رَاجَعْتِهِ، قَالَتْ: يَا رَسُولَ الله تَأْمُرُنِي قَالَ: (إِنَّمَا أَنَا أَشْفَعُ) قَالَتْ: لَا حَاجَةَ لِي فِيهِ

"బరీరా పట్ల ముఘీస్ ప్రేమ మరియు ముఘీస్ పట్ల బరీరా ద్వేషాల్ని చూస్తే విచిత్రం అనిపించడం లేదా?" (ఆ సందర్భంలో) ప్రవక్త బరీరాతో చెప్పారు: "నీవు తిరిగి ముఘీస్ తో ఉంటే బావుంటుంది" అని. అప్పుడు బరీరా అడిగింది: ప్రవక్తా! మీరు ఆదేశిస్తున్నారా? అని. అందుకు ప్రవక్త చెప్పారు: "లేదు, నేను సిఫారసు చేస్తున్నాను". "నాకు అతని అవసరం లేదు" అని బరీరా నిక్కచ్చిగా చెప్పేసింది. (బుఖారి 5283).

అనుభవం చేసి చూడు; ప్రజల్లో ఎవరికైనా అతని ఓ అవసరం లో సిఫారసు చేయి. నీ సోదరుడ్ని సంతోష పెట్టిన సత్కార్యం నీ గుండెను ఎలా చల్లబరుచుతుందో, అతని దుఆ వల్ల నీ హృదయా-నికి ఎంత సంతోషం కలుగుతుందో తెలుస్తుంది. అది క్షణం పాటు శ్రమ కావచ్చు కాని దీర్ఘ కాల సంతోషాన్ని తెస్తుంది. ఓ గడియ సమయం వెచ్చించుటయే కావచ్చు కాని సుఖుసంతోష జీవితానికి కారణం అవుతుంది.

* * *

# అష్ట వనం
# ప్రజల మధ్య సయోధ్యకు ప్రయత్నించుట

﴿إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ فَأَصْلِحُوا بَيْنَ أَخَوَيْكُمْ وَاتَّقُوا اللهَ لَعَلَّكُمْ تُرْحَمُونَ﴾

[الحجرات:١٠]

﴿విశ్వాసులు పరస్పరం సోదరులు. కనుక మీ సోదరుల మధ్య సంబంధాలను సంస్కరించండి. అల్లాహ్ కు భయపడండి, మీపై దయ

**చూపటం జరగవచ్చు﴿.** (హుజురాత్ 49: 10).

సోదరా! మంచి మనస్సులు అనైక్యత, భిన్నత్వం అంటే సహించవు, ఇష్టపడవు. అవి స్వచ్ఛత, పవిత్రతను ఇష్టపడని నైర్మల్యానికి దూరంగా కలుషితమైన సమాజంలో అవి దాన్ని లెక్కిస్తాయి. అందుకే అవి (మంచి మనస్సులు) పవిత్ర ఛాయలోనే నీడ వెతుకుతూ ఉంటాయి. సౌభ్రాతృత్వంతో వీచే గాలితోనే ప్రీతి చెందుతాయి. ప్రేమ పచ్చిక మరియు అనురాగ పుష్పాల మధ్యే తృప్తి చెందుతాయి. అందుకే ప్రేమంగా ఉండేవారి మధ్య ద్వేషాల తుఫాను గాలి వీస్తున్నప్పుడు మంచి మనస్సుగలవాడు తృప్తిగా ఉండలేని విషయం నీవు చూస్తావు. అప్పుడు అతడు శాంతిపావురం మాదిరిగా తహతహలాడుతూ హృదయాల్లో ప్రేమ, మనస్సులో నైర్మల్యం తిరిగి రానంత వరకు నిద్రపోడు. పరస్పరం సత్సంబంధాలు లేని వారి మధ్య రాజీ కుదిర్చే వ్యక్తి ఎంత చల్వ హృదయుడు. ఈ శ్రేయోభిలాషిది ఎంత మంచి మనస్సు.

ఈ తోట ఫలం అల్లాహ్ సంతృప్తితో పాటు గొప్ప పుణ్యం కూడాను.

﴿لَا خَيْرَ فِي كَثِيرٍ مِنْ نَجْوَاهُمْ إِلَّا مَنْ أَمَرَ بِصَدَقَةٍ أَوْ مَعْرُوفٍ أَوْ إِصْلَاحٍ بَيْنَ النَّاسِ وَمَنْ يَفْعَلْ ذَلِكَ ابْتِغَاءَ مَرْضَاةِ اللهِ فَسَوْفَ نُؤْتِيهِ أَجْرًا عَظِيمًا﴾ [النساء:١١٤]

**﴿ప్రజలు జరిపే రహస్య సమాలోచనలలో సాధారణంగా ఏ మేలూ ఉండదు. కాని ఎవరైనా రహస్యంగా దానధర్మాలు చెయ్యండి అని బోధిస్తే లేక ఏదైనా సత్కార్యం కొరకు లేదా ప్రజల వ్యవహారాలను చక్కబరిచే ఉద్దేశ్యంతో ఎవరితోనైనా ఏదైనా రహస్యం చెబితే అది**

**మంచి విషయమే. ఎవరైనా అల్లాహ్ సంతోషం కొరకు ఈ విధంగా చేస్తే వారికి మేము గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాము**﴾. (నిసా 4: 114).

నీ సోదరుల మధ్య రాజీ కుదిర్చే పని దుఆతో ఆరంభించు. ఇలా దుఆ చెయి: అల్లాహ్ ఈ మేలు కొరకు వారి హృదయాలను తెరువుగాక! అల్లాహ్ ఇలా అంటున్నాడు: ﴾وَالصُّلْحُ خَيْرٌ﴿ ﴾రాజీ కుదుర్చడంలోనే ఎంతో మేలుంది﴿.

వేరు వేరు దృక్పథాల్ని దగ్గర చేసే, విభేదాల కారణాల్ని తక్కువ చేసే ప్రయత్నం చేయి. ఒకరి పట్ల ఒకరికి ప్రేమ కలుగజేయి. ప్రతి ఒక్కరికి రెండోవాడు అతనితో చాలా గాఢంగా ప్రేమిస్తున్నాడని, అతనిలో నీ మీద ఏలాంటి ద్వేషం, కపటం లేదని తెలియజేయి. ఇందులో నీకు కొంత అబద్ధం చెప్పవలసి వచ్చినా పరవాలేదు. (ఈ అబద్ధం అనుమతి కేవలం రాజీ కుదర్చడానికే సుమా, మరే దానికి కాదు). ప్రవక్త ﷺ ఇలా ఆదేశించారు:

(لَيْسَ الْكَذَّابُ الَّذِي يُصْلِحُ بَيْنَ النَّاسِ فَيَنْمِي خَيْرًا أَوْ يَقُولُ خَيْرًا)

**"ప్రజల మధ్య సంబంధాలను చక్కదిద్దే ఉద్దేశ్యంతో ఒకరి సద్గుణాలు మరొకరి ముందు వ్యక్తపరిచేవాడు లేదా ఒకర్ని గురించి ఏదైనా మంచి విషయాన్ని మరొకరి ముందు వెలిబుచ్చేవాడు అబద్ధాల-కోరు కాజాలడు"**. (బుఖారి 2692, ముస్లిం 2605).

సోదరుల మధ్య సంధి కుదర్చడం కూడా ఓ సత్కార్యమే. అందుకు ఈ పని చేస్తూ పుణ్యాన్ని ఆశించడం మరచిపోకు. అదే సద్భాగ్య రహస్యం. సంధి కుదుర్చడానికి తాళంచెవి లాంటిది. స్వీకృతికి సబబు. ప్రవక్త ﷺ ఇలా ఆదేశించారు:

(كُلَّ يَوْمٍ تَطْلُعُ فِيهِ الشَّمْسُ يَعْدِلُ بَيْنَ الِاثْنَيْنِ صَدَقَةٌ)

**"సూర్యుడు ఉదయించే ప్రతిదినమూ ఇద్దరి మధ్య న్యాయబద్ధంగా సంధి కుదుర్చడం కూడా సత్కార్యమే".** (బుఖారి 2989, ముస్లిం 1009).

❋ ❋ ❋

# నవ వనం

## ప్రచారం, శిక్షణ

అల్లాహ్ సాక్షిగా ఇంతకంటే అందమైన తోట మరొకటి ఉండదు; రకరకాల ఫలాలు, ప్రభావితం చేసే పుష్పాలు, ఈ తోట దర్శనానికి వచ్చిన వాడు అలసిపోడు, దాని చెలమలు అంతం కావు. దాని ఛాయ ఎడతెగనిది. దాని ఊటలు లెక్కలేనివి. అందులో తన హృదయం, నోరు మరి ఆలోచనలతో పనితీసుకునువాడే విజయవంతుడు. తేనెటీగ మాదిరిగా; అది విసుగు, అలసట అంటే తెలియదు. రకారకాల రసాన్ని పీల్చుకుంటూ తేనె తయారు చేస్తుంది. ఈ (ప్రచార, శిక్షణ) తోటలో పని చేసేవాడు ప్రతిఫలం పొందుతాడు. దాని కోతకు సిద్ధమయ్యేవాడు లాభం మరియు సంతోషం పొందుతాడు.

ఒక మంచి మాట ద్వారా నీవు బోధన ఆరంభించు. ఎందుకనగా మంచి మాట ఒక సదకా (సత్కార్యం). ఒక చిరునవ్వు ద్వారా ప్రచారం ఆరంభించు. నీ తోటి సోదరునితో నీవు మందహాసముతో మాట్లాడడం కూడా సత్కార్యం. నీ ఉత్తమ

నడవడిక ద్వారా నీవు ప్రచారకుడివయిపో. నీవు నీ ధనంతో ప్రజల్ని ఆకట్టుకోలేవు. నీ సద్వర్తనతో ఆకట్టుకోగలుగుతావు.

సోదరా! ప్రవక్తగారి ఒక వచనం అయినా సరే ఇతరుల వరకు చేరవేయి. నీ ప్రేమికుల గుండెల్లో ప్రవక్త గారి ఒక సంప్రదాయ ప్రేమను కలిగించు. వారి హృదయాలను వారి ప్రభువు విధేయతతో అలంకరించు. వివేకము మరియు మంచి ఉపదేశం ద్వారా వారిని పిలువు. దూరం చేసే మాటలు, కఠోర పద్ధతి విడనాడు.

﴿فَبِمَا رَحْمَةٍ مِنَ اللهِ لِنْتَ لَهُمْ وَلَوْ كُنْتَ فَظًّا غَلِيظَ الْقَلْبِ لَانْفَضُّوا مِنْ حَوْلِكَ فَاعْفُ عَنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمْ وَشَاوِرْهُمْ فِي الْأَمْرِ فَإِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى اللهِ إِنَّ اللهَ يُحِبُّ الْمُتَوَكِّلِينَ﴾ [آل عمران:١٥٩]

﴾(ప్రవక్తా!) అల్లాహ్ యొక్క అనంత కరుణ వల్లనే నీవు వారిపట్ల మృదు స్వభావుడవు అయ్యావు. నీవే గనక కర్కశుడవు కఠిన హృదయుడవు అయినట్లయితే వారందరూ నీ చుట్టు పక్కల నుండి దూరంగా పోయేవారు﴿. (ఆలి ఇమ్రాన్ 3: 159).

నీ పట్ల తప్పు చేసిన వాడిని క్షమించి పిలుపునివ్వాలని ఆశించు. పాపంలో మునిగి ఉన్న నీ సోదరునికి సహాయం చేసి నీ చేత అతని సన్మార్గానికి మార్గం సుగమం చేయి. రుజుమార్గం నుండి దూరమైన ప్రతి ఒక్కరి పట్ల వాత్సల్య కాంతి ద్వారా నీ కళ్ళను ప్రకాశవంతం చేసుకో చివరికి నీవు ఎవరెవరి కోసం సన్మార్గం కోరుతున్నావో వారికి ఈ కాంతి లభిస్తుంది.

నీ పొరుగువానికి ఒక క్యాసెట్ బహుకరించి, లేదా నీ మిత్రునికి ఓ పుస్తకం పంపి, ఇస్లాం వైపు స్వచ్ఛముగా పిలిచి అల్లాహ్

అతనికి సధ్భాగ్యం ప్రసాదించుగాక అని ఆశిస్తూ కూడా నీవు ప్రచారకునివి కావచ్చు.

నీకు ప్రసాదించబడిన సర్వ శక్తులను, ఉపాయాలను ఉపయోగించి ప్రచారకునివి కావచ్చు. నీవు కాలు మోపిన ప్రతి చోట శుభం కలగజేసేవానివిగా అయిపో. అడ్డంకులుంటాయని భ్రమ పడకు. చిన్న వాటిని మహా పెద్దగా భావించి (భయం చెందకు). విద్యావంతులు, గొప్ప ప్రచారకులతో సంప్రదించి నీ ప్రచారం ఆరభించు. ఇలా నీ ప్రచారం పరిపూర్ణజ్ఞానం మీద ఆధారపడి నడుస్తూ ఉంటుంది.

﴿ ادْعُ إِلَى سَبِيلِ رَبِّكَ بِالْحِكْمَةِ وَالْمَوْعِظَةِ الْحَسَنَةِ وَجَادِلْهُمْ بِالَّتِي هِيَ أَحْسَنُ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ بِمَنْ ضَلَّ عَنْ سَبِيلِهِ وَهُوَ أَعْلَمُ بِالْمُهْتَدِينَ ﴾ [النحل:١٢٥]

﴿నీ ప్రభువు మార్గం వైపునకు పిలువు, వివేకంతో, చక్కని హితబోధతో. ఉత్తమోత్తమ రీతిలో వారితో వాదించు. నీ ప్రభువుకే బాగా తెలుసు; ఆయన మార్గం నుండి తప్పిపోయినవాడు ఎవడో, రుజు మార్గంపై ఉన్నవాడూ ఎవడో.﴾ (నహ్లా 16: 125).

నీ బాధ్యత సందేశం అందజెయ్యడమే.

﴿ وَمَا عَلَيْنَا إِلَّا الْبَلَاغُ الْمُبِينُ ﴾. [يس ١٧]

﴿స్పష్టమైన రీతిలో సందేశాన్ని అందజేయడమే మా బాధ్యత﴾. (యాసీన్ 36: 17). హృదయాలకు మార్గం చూపే బాధ్యత, తాలాలు పడి ఉన్న వాటిలో తాను కోరేవారివి విప్పే బాధ్యత కూడా అల్లాహ్‌దే.

﴿ ذَلِكَ هُدَى اللهِ يَهْدِي بِهِ مَنْ يَشَاءُ وَمَنْ يُضْلِلِ اللهُ فَمَا لَهُ مِنْ هَادٍ ﴾ [الزمر:٢٣]

**﴾ఇది అల్లాహ్ మార్గదర్శకత్వం. దీని ద్వారా ఆయన తాను కోరిన వారిని సత్యమార్గంపైకి తీసుకువస్తాడు. స్వయంగా అల్లాహ్ మార్గం చూపనివాడికి, మరొక మార్గదర్శకుడు ఎవ్వడూ లేడు.﴿** (జుమర్ 39: 23).

నీ ప్రచారం ఫలించినది, దాని ఫలితంగా పండిన ఫలాలు చూసి సంతోషపడు. నీవు పొందే ప్రతి విజయాన్ని నీ కొరకు వేచి చూస్తున్న, నీ అడుగులు పడటానికి ఎదురుచూస్తున్న మరో విజయానికి మెట్టుగా ఉంచి ముందుకెదుగు.

ప్రవక్త ﷺ తమ జాతి వారి సన్మార్గంతో ఎంత సంతోషించారు? కాదు, అనారోగ్య యూదుని పిల్లవాని సన్మార్గంతో ప్రవక్త ﷺ చాలా సంతోషించారు. ఆ సంఘటనను అనస్ ؓ ఇలా ఉల్లేఖించారు:

(كَانَ غُلَامٌ يَهُودِيٌّ يَخْدُمُ النَّبِيَّ ﷺ فَمَرِضَ فَأَتَاهُ النَّبِيُّ ﷺ يَعُودُهُ فَقَعَدَ عِنْدَ رَأْسِهِ فَقَالَ لَهُ أَسْلِمْ فَنَظَرَ إِلَى أَبِيهِ وَهُوَ عِنْدَهُ فَقَالَ لَهُ أَطِعْ أَبَا الْقَاسِمِ ﷺ فَأَسْلَمَ فَخَرَجَ النَّبِيُّ ﷺ وَهُوَ يَقُولُ الْحَمْدُ لِلَّهِ الَّذِي أَنْقَذَهُ مِنْ النَّارِ)

ఒక యూద బాలుడు ప్రవక్త సేవ చేస్తూ ఉండేవాడు. ఒకసారి అతని ఆరోగ్యం చెడిపోయింది. అతడ్ని పరామర్శించడానికి ప్రవక్త ﷺ వచ్చి, అతని తలాపున కూర్చున్నారు. కొంతసేపటికి "నీవు ఇస్లాం స్వీకరించు" అని అతనితో అన్నారు. అప్పుడు అతడు అక్కడే ఉన్న తన తండ్రి వైపు చూశాడు. దానికి అతను నీవు అబుల్ ఖాసిం ﷺ (అంటే ప్రవక్త) మాటను అనుసరించు అని అన్నాడు. అప్పుడు ఆ బాలుడు ఇస్లాం స్వీకరించాడు. (ఆ తర్వాత

కొంత సేపటికి ఆ బాలుడు చనిపోయాడు. అప్పుడు ప్రవక్త అల్ హందులిల్లాహ్। అల్లాహ్ ఇతడిని నరకం నుండి కాపాడాడు అన్నారు. (బుఖారి 1356).

తలతలలాడే ప్రవక్త మాటలను శ్రద్ధగా విను, అతిఉత్తమ, అతిఉన్నతమైన ప్రచారకులు (అంటే ప్రవక్త) తాను తయ్యారు చేసిన ప్రచారకుల్లో చిత్తశుద్ధిగల ఒకరైనా అలీ బిన్ అబీ తాలిబ్ ﷺ కు ఖైబర్ రోజున ఇలా చెప్పారు:

(ادْعُهُمْ إِلَى الْإِسْلَامِ وَأَخْبِرْهُمْ بِمَا يَجِبُ عَلَيْهِمْ فَوَاللهِ لَأَنْ يُهْدَى بِكَ رَجُلٌ وَاحِدٌ خَيْرٌ لَكَ مِنْ حُمْرِ النَّعَمِ)

"వారిని ఇస్లాం వైపునకు పిలువు. వారిపై విధిగా ఉన్న విషయాల్ని వారికి తెలియజేయి. అల్లాహ్ సాక్షిగా। నీ ద్వారా ఒక్క మనిషికి కూడా సన్మార్గం ప్రాప్తమయ్యిందంటే అది నీకు మేలు జాతికి చెందిన ఎర్ర ఒంటెల కంటే ఎంతో ఉత్తమం". (బుఖారి 2942).

ప్రచార కార్యం ద్వారా లేదా ఎవరికైనా ఒక ధర్మ విషయం నేర్పడం ద్వారా నీవెన్ని పుణ్యాలు పొందుతావు లెక్కించలేవు. నీవు ఇచ్చిన పిలుపు ప్రకారం ఆచరించే వారు, నీవు నేర్పిన విద్యకు క్రియరూపం ఇచ్చేవారు ఎంతమంది ఉంటారో అంతే పుణ్యం నీకు లభిస్తుంది. వారి పుణ్యాల్లో ఏలాంటి కొరత జరగదు. అల్లాహ్ గొప్ప దయగలవాడు.

ప్రచార కార్యం నీ నుండి, నీ ఇల్లాలు పిల్లలతో, నీ దగ్గరివారితో ఆరంభం చేయి. బహుశా అల్లాహ్ నీ శ్రమలో శుభం కలుగు

జేయుగాక. నీ సత్కార్యాన్ని అంగీకరించుగాక. ఆయన చాలా దాతృత్వ, ఉదార గుణం గలవాడు.

అల్లాహ్ వైపు పిలుపుకు సంబంధించిన ఓ సత్కార్య సంఘటన శ్రద్ధగా చదువు. ఎవరితో ఈ సంఘటన జరిగిందో స్వయంగా అతడే చెప్పాడు. అతను ఇటాలీ దేశానికి సంబంధించిన అల్‌బర్తో ఓ. పచ్చీని (Alberto O. Pacini).:- నాకు సత్య ధర్మం వైపునకు సన్మార్గం చూపిన అల్లాహ్ కే అనేకానేక స్తోత్రములు. అంతకు మునుపు నేను నాస్తికునిగా, విలాసవంతమైన జీవితం గడుపుతూ మనోవాంఛల పూజ చేసేవాడిని. జీవితం అంటే డబ్బు, పైసా అని. సంపాదనే పరమార్థం అని భావిస్తూ ఉండేవాడిని. ఆకాశ ధర్మా-లన్నిటితో విసుగెత్తి పోయి ఉంటిని. ప్రథమ స్థానంలో ఇస్లామే ఉండినది. ఎందుకనగా మా సమాజంలో దానిని చరిత్రలోనే అతి చెడ్డ ధర్మంగా చిత్రీకరిస్తున్నారు. ముస్లిములు అంటే మా మదిలో విగ్రహాలను పూజించేవారు, సహజీవనం చేయలేనివారు, ఏదో కొన్ని అగోచరాలను నమ్ముతూ వాటి ద్వారానే తమ సమస్యల పరిష్కారాన్ని కోరువారు. రక్తపిపాసులు, గర్వులు, కపటులు మరియు ఇతరులతో ప్రేమపూర్వకమైన వాతవరణంలో జీవితం గడిపే గుణం లేనివారు అని అనుకునేవాడిని.

ఇస్లాంకు వ్యతిరేకమైన ఈ వాతావరణంలో నేను పెరిగాను. కాని అల్లాహ్ నా కొరకు మార్గదర్శకత్వం వ్రాసాడు, అది కూడా సంపాదన కొరకై ఇటాలీ వలస వచ్చిన ఓ ముస్లిం యువకుని ద్వారా. ఏ ఉద్దేశ్యం లేకుండానే నేను అతడిని కలిశాను. ఒక రాత్రి నేను చాలా సేపటి వరకు ఒక బార్ లో రాత్రి గడిపి తిరిగి

వస్తున్నాను. మత్తు కారణంగా పూర్తి స్పృహ తప్పి ఉన్నాను. రోడ్ మీద నడుస్తూ వస్తున్నాను నాకు ఏదీ తెలియకుండా ఉంది పరిస్థితి. అకస్మాత్తుగా వేగంగా వస్తున్న ఓ కార్ నన్ను ఢీకొంది. నేలకు ఒరిగాను. నా రక్తంలోనే తేలాడుతుండగా, అప్పుడే ఆ ముస్లిం యువకుడు తారసపడి నా తొలి చికిత్సకు ప్రయత్నం చేశాడు. పోలీస్ కు ఖబరు ఇచ్చాడు. నేను కోలుకునే వరకు నన్ను చూసుకుంటూ నా సేవలో ఉన్నాడు. ఇదంతా నాకు చేసిన వ్యక్తి ఒక ముస్లిం అని నేను నమ్మలేక పోయాను. అప్పుడు నేను అతనికి దగ్గరయ్యాను. అతని ధర్మం యొక్క మూల విషయాలు తెలుపమని కోరాను. దేని గురించి ఆదేశిస్తుంది, దేని గురించి నివారిస్తుందో చెప్పమన్నాను. అలాగే ఇతర మతాల గురించి నీ ధర్మ అభిప్రాయమేమిటి? ఈ విధంగా ఇస్లాం గురించి తెలుసుకొని, ఆ యువకుని సద్వర్తన వల్ల అతనితో ఉండసాగాను. చివరికి పూర్తి నమ్మకం కలిగింది; నేను అజ్ఞానంలో ఉండి నా ముఖంపై దుమ్ము రాసుకుంటుంటినీ అని, ఇస్లామే సత్యధర్మమని. వాస్తవానికి అల్లాహ్ చెప్పింది నిజమేనని:

﴿وَمَنْ يَبْتَغِ غَيْرَ الإِسْلَامِ دِينًا فَلَنْ يُقْبَلَ مِنْهُ وَهُوَ فِي الآخِرَةِ مِنَ الخَاسِرِينَ﴾
[آل عمران:٨٥]

﴿ఎవడైనా ఈ విధేయతా విధానాన్ని (ఇస్లాం) కాక మరొక మార్గాన్ని అవలంబించదలిస్తే, ఆ మార్గం ఎంతమాత్రం ఆమోదించ బడదు. అతడు పరలోకంలో విఫలుడౌతాడు, నష్టపోతాడు﴾. (ఆలి ఇమ్రాన్ 3: 85). అప్పుడు నేను ఇస్లాం స్వీకరించాను.

❊ ❊ ❊

# దశ వనం

## ఉపవాస విరమణ (ఇఫ్తార్ చేయించుట)

కేవలం అల్లాహ్ సంతృప్తి కొరకు ఇందులో ఓ పాలు పంచుకున్నవారికి రెండింతల పంట, అంటే నీవు ఒక్క రోజులో రెండు ఉపవాసాలు ఉంటున్నావన్నమాట. అది ధర్మసంపద నుండి కొంత ఖర్చు పెట్టినంత మాత్రనా. దట్టమైన తోటల ఛాయలో నీవు ఛాయ పొందుతావు. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

(مَنْ فَطَّرَ صَائِمًا كَانَ لَهُ مِثْلُ أَجْرِهِ غَيْرَ أَنَّهُ لَا يَنْقُصُ مِنْ أَجْرِ الصَّائِمِ شَيْئًا)

**"ఎవరు ఉపవాసమున్నవారికి ఇఫ్తార్ చేయిస్తారో అతనికి ఉపవాసమున్నవారంత పుణ్యం లభించును. ఉపవాసమున్నవారి పుణ్యంలో ఏ కొరత జరగదు".** (తిర్మిజి 807. ఈ హదీసు హసన్ మరియు సహీ అని ఇమాం తిర్మిజి స్వయంగా చెప్పారు).

ఈ రోజుల్లో -అల్లాహ్ దయతో- కొన్ని స్వచ్ఛంద సేవ సంస్థలు ఎన్నో చోట్ల ఈ ఆరాధనను చాలా సులభమైనదిగా చేస్తున్నారు. కొన్ని (ఇఫ్తార్ చేయించే) మార్గాలు చూపిస్తారు. నీవు నీ కొంత సంపదతో అందులో పాల్గొనవచ్చు. వాస్తవానికి ఇది అగత్య పరులపై అల్లాహ్ కరుణ మరియు ఉపకారం చేసేవారికై రెట్టింపు పుణ్యాలకు మంచి దారి.

నీవు స్వయంగా ఈ దృశ్యాలు చూసి ఉంటావు. మస్జిదు ఆవరణలో మంచి మంచి ఆహారపదార్థాలతో విస్తరి వేయబడి

ఉంటుంది. దాని చుట్టు దేశ, విదేశ బీద ముస్లింలు ఎంతో ప్రేమ, సంతోషంతో కూర్చుండి ఉంటారు. శ్రీమంతులు, ధనవంతులు స్వయంగా వారి సేవలో ఉండటాన్ని చూసి నీ నర నరాల్లో విశ్వాసం జీర్ణించుకుపోతుంది. వారు (శ్రీమంతులు) వారి(ఇఫ్తార్ చేయువారి)కి చన్నీళ్ళు, వేడి వేడి జిలేబీలు, ఇతర తీపి పదార్థాలు అందిస్తూ ఉంటారు. సౌభ్రాతృత్వం, ప్రేమతో కూడిన చిరునవ్వు దాని మాధుర్యాన్ని మరింత పెంచుతుంది. ఇది ఓ చెప్పరాని విశ్వాసం. ఇది నిన్ను నీ ధర్మంపై గౌరవంగా ఉండే విధంగా చేస్తుంది. ఈ ధర్మమే ధనవంతుడిని పేదవాని పెదవుపై చిరునవ్వు తెప్పించే వానిగా చేస్తుంది. అంతే కాదు ధనవంతుడు స్వయంగా పేదలను వెతికి వారు సంతోషపడే వరకు వారికి ఇస్తూ ఉండే విధంగా చేస్తుంది.

వాస్తవానికి నేను ఆ సౌభ్రాతృత్వ దృశ్యాన్ని మరవలేను. నా కళ్ళార నేను చూశాను (ఇఫ్తార్ సందర్భంలో) ఒక యజమాని తన చేతిలో ముద్ద తీసుకొని తన పనిమనిషి నోటిలో పెట్ట బోయాడు. ఆ పనిమనిషి సిగ్గుపడి తాను కూర్చున్న స్థలాన్ని వదలి పరిగెత్తాడు. యజమాని అతని వెంట పరుగిడుతూ చివరికి అతని నోట్లో ముద్ద పెట్టాడు. ఇది ఏదో ఒక నూతన సంఘటన కాదు. ప్రవక్త ﷺ ప్రవచనానికి ఆచరణ రూపం.

(إِذَا أَتَى أَحَدَكُمْ خَادِمُهُ بِطَعَامِهِ فَإِنْ لَمْ يُجْلِسْهُ مَعَهُ فَلْيُنَاوِلْهُ لُقْمَةً أَوْ لُقْمَتَيْنِ أَوْ أُكْلَةً أَوْ أُكْلَتَيْنِ فَإِنَّهُ وَلِيَ عِلَاجَهُ)

"మీలో ఎవరి దగ్గరికైనా అతని సేవకుడు భోజనం తీసుకువస్తే,

**అతను సేవకుడ్ని తనతో పాటు భోజనానికి కూర్చోబెట్టుకోలేని స్థితిలో ఉంటే అందులో నుంచి ఒక రెండు ముద్దలయినా అతనికి తప్పకుండా పెట్టాలి. ఎందుకంటే అతను అన్నం వండే శ్రమ భరించాడు".** (బుఖారి 2557, ముస్లిం 1663).

❊ ❊ ❊

# పదకుండవ వనం

## పేద రుణగ్రస్తునికి సౌలభ్యం కలుగజేయుట

ప్రియసోదరా! అల్లాహ్ నీపై తన ప్రత్యేక అనుగ్రహాన్ని అనుగ్రహించి ఉంటే డబ్బు అవసరం గల ఓ సోదరునికి నీవు సహాయం చేసి ఉంటే, అతడు నీ సొమ్ము తిరిగి ఇవ్వడానికి నీవు అతనిపై ఒత్తిడి తీసుకువచ్చి నీవు చేసుకున్న శుభప్రదమైన బహుమానాన్ని పాడుచేసుకోకు. అతనికి సౌలభ్యం కలుగజేయి. అతని వ్యవధిని కొంత పొడిగించు. అతన్ని ఎత్తిపొడచి, హెచ్చరించి లేదా మాటిమా- టికి అడిగి నీ దానాన్ని కలుషితం చేయకు. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

(مَنْ يَسَّرَ عَلَى مُعْسِرٍ يَسَّرَ اللهُ عَلَيْهِ فِي الدُّنْيَا وَالْآخِرَةِ)

**"ఎవరు పేదరుణగ్రస్తునికి సౌలభ్యం కలుగుజేస్తారో అల్లాహ్ అతనికి ఇహపరాల్లో సౌలభ్యం కలుగజేస్తాడు".** (ముస్లిం 2699).

అతనికి వ్యవధి ఇవ్వడమే కాకుండా కొంత అప్పు అతని నుండి మాఫీ చేసి, అంటే ఇచ్చేదానికంటే మరీ తక్కువ తీసుకొని

నీ ఈ ఉపకారతోటను మరింత అందంగా చేసుకో. ఇలా నీవు పుణ్యం సంపాదించుకొని ముందు నీపై గొప్ప ఉపకారం చేసినవాడివి అవుతావు. ఆ తర్వాత అతని భారాన్ని దించి అతని పట్ల ఉపకారం చేసినవాడివవుతావు. ప్రవక్త ﷺ ఇలా చెప్పారు:

(مَنْ سَرَّهُ أَنْ يُنْجِيَهُ اللهُ مِنْ كُرَبِ يَوْمِ الْقِيَامَةِ فَلْيُنَفِّسْ عَنْ مُعْسِرٍ أَوْ يَضَعْ عَنْهُ)

**"అల్లాహు తఆలా పరలోక కష్టాల నుండి కాపాడి, మోక్షం ప్రాప్తించాలని ఎవరికి ఇష్టమో వారు పేద ఋణగ్రస్తునికి తగినంత వ్యవధి ఇవ్వాలి. లేదా అతని అప్పును మాఫీ చేయాలి"**. (ముస్లిం 1563).

మనం ఇహలోక సుఖం గురించి ఎంతో పాకులాడుతాము. కాని దాని వరకు చేర్పించే సరియైన దారిని తప్పిపోతాము. లేదా ఇలాంటి దైవమార్గాల్లో సుఖం ఉండదని భ్రమ చెందుతాము. అయితే ఇక నుండి అల్లాహ్ తన గ్రంథంలో మరియు ప్రవక్త తమ నోట చేసిన వాగ్దానాలను పూర్తి విశ్వాసంతో నమ్మాలి. అప్పుడే మనం ఇహపరాల సుఖాన్ని పొందగలుగుతాము.

* * *

# పన్నెండవ వనం

## అల్లాహ్ మార్గంలో పోరాడేవ్యక్తి మరియు అతని ఇంటివారి అవసరాలు తీర్చుట

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు:

مَنْ جَهَّزَ غَازِيًا فِي سَبِيلِ اللهِ فَقَدْ غَزَا وَمَنْ خَلَفَ غَازِيًا فِي سَبِيلِ اللهِ بِخَيْرٍ فَقَدْ غَزَا

"అల్లాహ్ మార్గంలో పోరాడే యోధునికి కావలసిన సామాగ్రి సమకూర్చేవాడు యోధునిగా పరిగణింపబడతాడు, అలాగే అల్లాహ్ మార్గంలో పోరాడే యోధుని ఇంటివారి అవసరాలు తీర్చేవాడు కూడా యోధునిగా పరిగణింపబడతాడు". (బుఖారి/ ఫజ్లు మన్ జహ్హజ గాజియ...2843, ముస్లిం/ ఫజ్లు ఇఆనతిల్ గాజీ...1895).

నీవు (బైటికి వెళ్ళకుండా) నీ ఇంటివారి మధ్య ఉండి, ఈ సత్కార్య వనం ద్వారా అల్లాహ్ మార్గంలో పోరాడే యోధునికి సమానమైన పుణ్యం పొందుతావు. అందుకై నీవు ఆ యోధుని కుటుంబాన్ని కనిపెట్టుకుంటూ, తండ్రి లాంటి ప్రేమ, అప్యాయత చూపుతూ, వారి అవసరాలు తీరుస్తూ ఉండు.

* * *

# పదమూడవ వనం

## దారి నుండి ఇబ్బంది కలిగించే వాటిని తొలగించుట

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారు:

(وَتُمِيطُ الأَذَى عَنِ الطَّرِيقِ صَدَقَةٌ)

"దారి నుండి అవస్త కలిగించే వస్తువును దూరం చేయుట ఒక సత్కార్యమే". (బుఖారి 2989, ముస్లిం 1009).

ఈ పని కేవలం పాకీవాళ్ళు మరియు (మున్సిపాలిటీకి సంబంధించిన) సఫాయివాళ్ళదే కాదు. వాస్తవానికి ఇది మనందరి పని. ఈ సత్కార్యంలో మనం వెనకబడి దాని అవసరం లేనట్లుగా భావించాము. మరికొందరు మనలో ఈ పనికి అతీతులుగా భావించి ఈ పనిని నీచంగా చూడసాగారు. కాని అల్లాహ్ వద్ద దాని స్థానం చాలా గొప్పగా ఉంది. దాని బహుమానం ఎంతో విలువైనది. ప్రవక్త ﷺ తెలుపుతున్న ఈ ప్రవచనాన్ని శ్రద్ధగా పఠించు:

(مَرَّ رَجُلٌ بِغُصْنِ شَجَرَةٍ عَلَى ظَهْرِ طَرِيقٍ فَقَالَ وَاللهِ لَأُنَحِّيَنَّ هَذَا عَنْ الْمُسْلِمِينَ لَا يُؤْذِيهِمْ فَأُدْخِلَ الْجَنَّةَ)

"ఒక వ్యక్తి దారికి అడ్డంగా ఉన్న ఓ చెట్టుకొమ్మ దగ్గర్నుంచి వెళుతూ, 'అల్లాహ్ సాక్షిగా! ఇది ముస్లిములకు బాధ కలిగించకుండా నేను దీన్ని ఇక్కడి నుండి దూరం చేస్తాను' అని (దూరం చేసేశాడు కూడా, అందుకు) అతణ్ణి స్వర్గంలో ప్రవేశింపజేయడం జరిగింది". (ముస్లిం 1914, బుఖారి 2472).

ఒక చెట్టు కొమ్మ, నీవు దారి నుండి తీసి పక్కకు వేస్తే, దాని ఫలితం భూమ్యాకాశాల వైశాల్యముగల స్వర్గం. ఇవి పుణ్య వనాలు, సత్కార్య తోటలు. మన ప్రభువు ఉదారుడు మరియు దయాశీలుడు.

* * *

# పద్నాల్గవ వనం
## మంచి మాట

ప్రియసోదరా! నీవు దానధర్మాలు చేసేంత పొడుగుగా నీ చేయి లేనట్లయితే, నీ సమయం, నీ హెూదా, నీ శక్తి సామర్థ్యాలను వ్యయం చేసి నీ తోటి సోదరులకు సహాయపడలేకపోతే, ఇంకే విధంగానైనా వారికి మేలు చేకూర్చలేక పోతే కనీసం ఒక మంచి మాట మాట్లాడడంలో వెనకాడకు. ఇది చాలా గొప్ప విషయం. దీని ద్వారా నీ ప్రభువును సంతోష పెట్టగలుగుతావు. నీ సోదరుడ్ని ఓదార్చగల్గుతావు. లెక్కలేనన్ని పుణ్యాలు సంపాదించుకోగల్గు-తావు. ప్రవక్త ﷺ చెప్పారు:

(وَالْكَلِمَةُ الطَّيِّبَةُ صَدَقَةٌ)

"మంచి మాట కూడా సత్కార్యమే". (బుఖారి 2989, ముస్లిం 1009).

* * *

# పదిహేనవ మరియు చివరి వనం
## ప్రజలకు బాధ కలిగించకుండా ఉండుట

సత్కార్య వనాలు అనేకం. వాటిలో అల్లాహ్ దయ చాలా ఎక్కువ. మేలైన మార్గాలు అనేకం. వ్రాస్తూపోతే స్థలం (కాగితం) సరిపోదు. సమయం తోడివ్వదు. కొంత మార్గం చూపడం కూడా

సరిపోతుంది. అల్లాహ్ గ్రంథంలో, ప్రవక్త ﷺ హదీసుల్లో మన రోగ నివారణ చాలా ఉంది. పోతే కొందరు స్వయం తమ పట్ల లోభిగా ప్రవర్తిస్తారు. పిసినారిగా మెదులుతారు. ఆ మేలు తమ సోదరుల వరకు చెందకుండా మసలుకుంటారు. కనీసం ఒక మంచి మాట ద్వారా అయినా మేలు చేయరు. దానికి వారు తమ శరీరంలోని నాలుకను కదలించడం తప్ప మరేమీ చేయనక్కరలేదు. కాని ఏ మేలు చేయరు. మంచి మాట మాట్లాడరు. అలాంటి వారికి చెప్పడానికి మిగిలింది ఇక ఒకే విషయం: మీరు కనీసం మీ పట్ల మేలు చేసుకోండి. ప్రజలకు హాని కలగకుండా మెదులుకోండి. తమ వాక్కర్మ ద్వారా బాధ కలిగించకండి. అబూ జర్ ؓ ఉల్లేఖించారు:

عَنْ أَبِي ذَرٍّ ؓ قَالَ سَأَلْتُ النَّبِيَّ ﷺ أَيُّ الْعَمَلِ أَفْضَلُ؟ قَالَ: (إِيمَانٌ بِاللهِ وَجِهَادٌ فِي سَبِيلِهِ قُلْتُ: فَأَيُّ الرِّقَابِ أَفْضَلُ قَالَ: (أَغْلَاهَا ثَمَنًا وَأَنْفَسُهَا عِنْدَ أَهْلِهَا) قُلْتُ فَإِنْ لَمْ أَفْعَلْ قَالَ: (تُعِينُ ضَايِعًا أَوْ تَصْنَعُ لِأَخْرَقَ) قَالَ: فَإِنْ لَمْ أَفْعَلْ قَالَ: (تَدَعُ النَّاسَ مِنْ الشَّرِّ فَإِنَّهَا صَدَقَةٌ تَصَدَّقُ بِهَا عَلَى نَفْسِكَ)

"ఏ ఆచరణ చాలా శ్రేష్ఠమైనద"ని నేను ప్రవక్త ﷺని అడిగాను. **"అల్లాహ్ ను విశ్వసించడం, ఆయన మార్గంలో యుద్ధం చేయడం"** అని ప్రవక్త ﷺ సమాధానమిచ్చారు. "ఏలాంటి బానిసకు స్వేచ్ఛ కలిగించడం ఉత్తమం" అని అడిగాను. దానికి ప్రవక్త ﷺ అన్నారు: **"ఎక్కువ ధర గలవాడికి మరియు యజమాని వద్ద ఉత్తమంగా ఉన్నవాడిని విముక్తి కలిగించడం"**. "ఇది చేసే శక్తి లేనిచో ఎలా?"

అని అడిగాను. "కష్టంలో ఉన్నవానికి సహాయం చేయు, పనిరాని వానికి పని చేసిపెట్టు" అని చెప్పారు ప్రవక్త. అది కూడా నేను చేయలేక పోయాననుకోండి, అప్పుడు? అని ప్రశ్నించినందుకు ప్రవక్త ﷺ ఇలా సమాధానమిచ్చారు: "ప్రజలకు నీ నుండి ఏ కీడు కలగకుండా జాగ్రత్తపడు. ఇది కూడా ఒక సదకా (సత్కార్యం). నీవు స్వయంగా నీపై సదకా చేసినవానివి అవుతావు". (బుఖారి 2518, ముస్లిం 84).

❊ ❊ ❊

# సత్కార్యవనాలకు చేర్పించే ఐదు మార్గాలు

ఇవి సంక్షిప్త మార్గాలు. అల్లాహ్ దయతో వీటి ద్వారా నీవు నిన్ను మరియు నీవు చేసే సత్కార్యం వృధా కాకుండా కాపాడు కోవచ్చు.

1- నీవు చేసే ప్రతి కార్యంలో అల్లాహ్ సంతృప్తిని మాత్రమే కోరు. ప్రవక్త పద్ధతిని అనుసరించు. ఏ ఆచరణ అయినా ఈ రెండు షరతులు లేనిదే సత్కార్యం కాదు.

﴿فَمَنْ كَانَ يَرْجُوا لِقَاءَ رَبِّهِ فَلْيَعْمَلْ عَمَلًا صَالِحًا وَلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهِ أَحَدًا﴾ [الكهف:١١٠]

﴾కనుక తన ప్రభువును కలుసుకోవాలని ఆశించేవాడు సత్కార్యాలు చేయాలి. ఆరాధనలో తన ప్రభువుతో పాటు మరెవ్వరినీ చేర్చకూడదు﴿. (కహఫ్ 18: 110).

2- ఏ సత్కార్యం గురించి విన్నా దానిని ఆచరించడంలో ఆలస్యం చేయకు. సంతోషంతో, ఇష్టాపూర్వంగా సద్మనస్సుతో ముందడుగు వేయి. ఇది దైవభీతి చిహ్నం. అల్లాహ్ ఇలా ఆదేశించాడు:

﴿وَسَارِعُوا إِلَى مَغْفِرَةٍ مِنْ رَبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا السَّمَوَاتُ وَالأَرْضُ أُعِدَّتْ لِلْمُتَّقِينَ﴾ [آل عمران:١٣٣]

**﴾మీ ప్రభువు క్షమాభిక్ష వైపునకు, స్వర్గం వైపునకు పోయే మార్గంలో పరుగెత్తండి. ఆ స్వర్గం భూమ్యాకాశాల అంత విశాలమైనది. అది భయభక్తులు కలవారి కొరకు తయారు చెయ్యబడింది.﴿** (ఆలి ఇమ్రాన్ 3: 133).

దైవాదేశాల పాలనకు త్వరపడే ఓ అరుదైన సంఘటన శ్రద్ధగా చదవండి: అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ﷺ నఫిల్ నమాజు చేస్తూ ఉన్నారు. నాఫిల్ అను ఆయన బానిస ప్రక్కనే కూర్చొండి, ఆయన ఏదైనా ఆదేశమిస్తే దాని పాలనకు వేచిస్తూ ఉన్నాడు. స్వయంగా నాఫిల్ ఓ గొప్ప పండితులు, ప్రఖ్యాతి గాంచిన హదీసు గ్రంథం మువత్త ఇమాం మాలిక్ యొక్క ఉల్లేఖకుల్లో ఒకరు. అతనిలో ఉన్న ఉన్నత గుణాల వల్ల అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ అతణ్ణి చాలా ప్రేమించేవారు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ నమాజులో ఖుర్ఆన్ పఠిస్తూ **﴾మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టనంత వరకు మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు﴿**. (ఆలిఇమ్రాన్ 3: 92). చదివినప్పుడు వెంటనే తన చెయితో సైగ చేశాడు. ఆదేశపాలనకై సిద్ధంగా ఉన్న నాఫిల్‌కు ఆయన ఎందుకు సైగ చేస్తున్నాడో అర్థం కాలేక

పోయింది. అర్థం చేసుకొనుటకై ఎంతో ప్రయత్నం చేశాడు. ఫలితం లేకపోయింది. అందుకు ఆయన సలాం తిప్పే వరకు వేచించి, ఎందుకు సైగ చేశారు? అని అడిగాడు. దానికి అబ్దుల్లాహ్ ఇలా సమాధానం చెప్పారు "అమితంగా నేను ప్రేమించే వస్తువులు ఏమిటని ఆలోచిస్తే నీవు తప్ప నాకు ఏదీ ఆలోచన రాలేదు. అయితే నేను నమాజులో ఉండగానే నీకు స్వేచ్ఛ ప్రసాదించుటకు సైగ చేయడమే మంచిదిగా భావించాను. నమాజు అయ్యే వరకు వేచిస్తే బహుశా నా కోరిక, వాంఛ ఆధిక్యత పొంది ఈ నిర్ణయానికి వ్యతిరేకం జరుగుతుందని భయం అనిపించింది. అందుకే వెంటనే సైగ చేశాను. ఈ మాటను విన్న నాఫిల్ వెంటనే "మీ సహచర్యం లభిస్తుంది కదా"? అని అడిగాడు. అవును నీవు నాతో ఉండవచ్చు అన్న హామీ ఇచ్చారు అబ్దుల్లాహ్.

3- అల్లాహ్ నీకు ఏదైనా సత్కార్యం చేసే భాగ్యం నొసంగాడంటే దానిని మంచి విధంగా సంపూర్ణంగా చేయుటకు ప్రయత్నించు.

﴿لِلَّذِينَ أَحْسَنُوا الْحُسْنَى وَزِيَادَةٌ وَلَا يَرْهَقُ وُجُوهَهُمْ قَتَرٌ وَلَا ذِلَّةٌ أُولَئِكَ أَصْحَابُ الْجَنَّةِ هُمْ فِيهَا خَالِدُونَ﴾ [يونس:٢٦]

**﴿మంచి పనులు చేసే వారికి మంచి బహుమానాలు లభిస్తాయి. ఇంకా ఎక్కువ అనుగ్రహం లభిస్తుంది. వారి ముఖాలను నల్లదనం గానీ అవమానం గానీ కప్పివేయవు. వారు స్వర్గానికి అర్హులు, అక్కడే శాశ్వతంగా ఉంటారు.﴾** (యూనుస్ 10: 26).

నీ అవసరం ఎవరికి పడిందో అతని స్థానంలో నీవు నిన్ను చూసుకో, అప్పుడు ప్రవక్త ఈ ఆదేశాన్ని కూడా దృష్టికి తెచ్చుకో:

(لَا يُؤْمِنُ أَحَدُكُمْ حَتَّى يُحِبَّ لِأَخِيهِ مَا يُحِبُّ لِنَفْسِهِ)

**"మీలో ఒకరు తాను తన గురించి కోరుకున్నట్లు తమ సోదరుని గురించి కోరనంత వరకు విశ్వాసి కాజాలడు".** (బుఖారి 13, ముస్లిం 45).

4- చేసిన పుణ్యాన్ని గుర్తు చేసుకోకు. ఎవరి పట్ల ఆ కార్యం చేశావో అతన్ని ఎత్తిపోడవకు, హెచ్చరించకు. దాని గురించి మరెవరికో చెప్పుకోబోకు. ఏదైనా ఔచిత్యం ఉంటే తప్ప. అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది గమనించు:

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تُبْطِلُوا صَدَقَاتِكُمْ بِالْمَنِّ وَالْأَذَى ﴾ [البقرة:٢٦٤]

**﴿విశ్వాసులారా! మీరు దెప్పిపొడిచి, గ్రహీత మనస్సును గాయపరచి మీ దానధర్మాలను మట్టిలో కలపకండి﴾.** (బఖర 2: 264).

నీవు చేసిన దాన్ని అల్లాహ్ వద్ద నీ త్రాసులో పెట్టడం జరుగుతుంది. ఎవరి పట్ల నీవు మేలు చేశావో వారు దాన్ని తిరస్కరించినా పరవా లేదు.

5- నీ పట్ల ఉపకారం చేసిన వారికి ప్రత్యుపకారం చేయి. అది కనీసం ఒక మంచి మాట ద్వారా అయినా సరే. అల్లాహ్ దయ తర్వాత నీవు సత్కార్యం చేయునట్లు ఇది నీకు తోడ్పడుతుంది. అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది:

﴿ وَلَا تَنْسَوُا الْفَضْلَ بَيْنَكُمْ ﴾ [البقرة:٢٣٧]

**﴿మీరు పరస్పర వ్యవహారాలలో ఔదార్యం చూపడం మరవకండి.﴾** (బఖర 2: 237).

# చివరిలో:

ఇవి కొన్ని సత్కార్యవనాలు, సత్కార్యతోటలు. అవి చేయుటకు సుగమమైన మార్గం ఉంది. ద్వారాలు తెరువబడి ఉన్నాయి. మంచి ఫలాలు ఉన్నాయి. ఇహపరాల్లో ఉత్తమమైన ఫలితాలూ ఉన్నా-యి. ఓ అల్లాహ్! నీకు ఇష్టమైనవి, నీవు కోరినవి చేసే సద్భాగ్యం మాకు ప్రసాదించమని, మాకు స్వర్గం ప్రసాదించి, నరకం నుండి కాపాడమని నీతో వేడుకుంటున్నాము. నీ మార్గంలో అత్యంత కృషి సలుపుతున్నవారికి, నీ మార్గంలో పోరాడుతున్న వారికి సహాయం చేయి. అల్లాహ్ వారి గురి సరిచేయి. వారి సామగ్రిలో శుభం కలుగజేయి. వారి బలం రెట్టింపు చేయి. వారిలోని రోగు లకు స్వస్థత ప్రసాదించు. అమరవీరులైనవారిని నీవు అంగీకరించు. వారిలోని బలహీనులకు అతిఉత్తమ సహాయకునివిగా అయిపో. ఓ అల్లాహ్ ఆక్రామకులైన యూదుల పంజా నుండి మస్జిద్ అక్సా-ను విడిపించు. ఓ అల్లాహ్ యూదులకు, వారికి తోడ్పడే వారికి ఓటమి పాలు చేయి. వారి మధ్య విభేదాలు పుట్టించు. వారిలో అనైక్యత ఏర్పరచు. వారిని ఇస్లాం మరియు ముస్లిముల కొరకు లాభకరంగా చేయి. అల్లాహ్ మా దేశంలో ప్రత్యేకంగా, తద్వారా ముస్లిములు జీవించే ప్రతి చోట శాంతిభద్రతలు వర్ధిల్లునట్లుగా చేయి. అల్లాహ్ నీవు ప్రసాదించిన మా భార్యల్లో, సంతానంలో, సంపాదనలో శుభం కలుగజేయి. వారిని ఇహపరాల్లో మా కళ్ళకు చల్లదనంగాచేయి. అల్లాహ్! మమ్మల్ని, మా తల్లిదండ్రుల్ని మరియు ముస్లిములందరిని క్షమించు. నిశ్చయంగా నీవు వినేవానివి, అంగీకరించేవానివి.

# విషయసూచిక


| పేజి | విషయం |
|---|---|
| 3 | ముస్లిముల రహస్యాలను కప్పి ఉంచుట |
| 11 | ముస్లిముల అవసరాలను తీర్చుట |
| 19 | అల్లాహ్ మార్గంలో దానధర్మాలు చేయుట |
| 38 | కరుణ, కటాక్షాలు |
| 47 | తల్లిదండ్రుల విధేయత |
| 55 | సంతాన సంరక్షన |
| 59 | ముస్లింల కొరకు సిఫారసు చేయుట |
| 61 | ప్రజల మధ్య సయోధ్యకు ప్రయత్నించుట |
| 64 | ప్రచారం, శిక్షణ |
| 71 | ఉపవాస విరమణ (ఇఫ్తార్ చేయించుట) |
| 73 | పేద రుణగ్రస్తునికి సౌలభ్యం కలుగజేయుట |
| 74 | అల్లాహ్ మార్గంలో పోరాడేవ్యక్తి అవసరాలు... |
| 75 | దారి నుండి ఇబ్బంది కలిగించేవాటిని తొలగించుట |
| 77 | మంచి మాట |
| 77 | ప్రజలకు బాధ కలిగించకుండా ఉండుట |
| 79 | సత్కార్యవనాలకు చేర్పించే ఐదు మార్గాలు |
| 83 | చివరిలో। |


مطبعة دار طيبة - الرياض - ت: ٤٢٨٣٨٤٠